# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,155 | పేజీలు -12 | శుక్రవారం - 03 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## నాటో నుంచి వైదొలుగుతాం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా తప్పుకోవడాన్ని తాను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన హింట్ ఇచ్చారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా మిగతా 2లో

## 35 దేశాలతో "హార్ముజ్" సమావేశం..



గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాటో దేశాలు అమెరికాకు సహకరించకపోయినా, గల్ఫ్ లోని మిగతా 2లో

## 'రాబోయే నెలలు మాములుగా ఉండవు'



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది.

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే నెలలు సులభంగా ఉండవని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి మిగతా 2లో

### తెలంగాణ పోరాటంలో 369మందిని
## కాంగ్రెస్ కాల్చి చంపింది



- అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు
- లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు.

లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విభజన అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. మిగతా 2లో

### వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల
# వడ్డీ లేని రుణాలు

- ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యం సాయంత్రం ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది.
- కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి దాన్ని ఆదుకుందని తెలిపారు.
- వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు చేరుస్తామని ప్రకటించారు.

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపైరేపటి నుంచి గ్రామ సభలు**


**290 కోట్ల జీరో టికెట్లు.. రూ.10 వేల కోట్లు ఆదా**

**రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామసభలు నిర్వహించాలి**



ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యం సాయంత్రం ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి మిగతా 2లో

### ప్రజా సమస్యలపై మాత్రం తమ పార్టీ పక్షాన పోరాటం చేస్తూనే ఉంటాం



- మావోయిస్టులు మా రక్తమే
- కమ్యూనిజం ఉన్నంత వరకు మావోయిజాన్ని అంతం చేయలేరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.
- అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులను ఇబ్బంది పెడితే తాము చేసిన చట్టాలే తమక ఉరితాడు అవుతుందని హెచ్చరించారు.
- కంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా న్యాయవ్యవస్థను బెదిరించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కమ్యూనిజం ఉన్నంత వరకు మావోయిజాన్ని అంతం చేయలేరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులను ఇబ్బంది పెడితే మిగతా 2లో

### ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: పొంగులేటి**

- రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
- ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు.



రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మిగతా 2లో

### ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కార్డు కట్!



- ఉద్యోగాలు దక్కకుండా అడ్డంకులు
- ఎత్తున పోరాటం చేస్తాం
- బాలింతలకు డబ్బులు
- కిట్లు బంద్ చేశారు
- ఐటీఆర్ ఫైల్ చేసిన వారి రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.

ఐటీఆర్ ఫైల్ చేసిన వారి రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని మిగతా 2లో

### పశ్చిమాసియా పరిణామాలపై
# రాజకీయ లబ్ధి కోసం పాకులాట

**కాంగ్రెస్.. రాజకీయ రాబందు**

- వదంతులతో ప్రజల్లో భయాందోళనల సృష్టి: మోదీ
- అస్సాం అసెంబ్లీ ఎన్నికల సమరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రచార పర్వాన్ని హోరెత్తించారు.
- 'ఈ ఎన్నికలు కేవలం విజయం కోసం కాదు వికసిత భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రజా తీర్పు' అంటూ గోగాముఖ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పేర్కొన్నారు.
- అస్సాంలో ఎన్‌డీఏ కూటమి వరుసగా మూడోసారి జయకేతనం ఎగురవేసి, ఘనమైన 'హ్యాట్రిక్' నమోదు చేయడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు.



అస్సాం అసెంబ్లీ ఎన్నికల సమరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రచార పర్వాన్ని హోరెత్తించారు. 'ఈ ఎన్నికలు కేవలం విజయం కోసం కాదు వికసిత భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రజా తీర్పు' అంటూ గోగాముఖ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

### హ్యామ్ రోడ్స్‌లో కాంగ్రెస్
## రూ.8 వేల కోట్ల స్కాం



- రోడ్ల అభివృద్ధి పేరిట తీసుకొస్తున్న కొత్త విధానం హ్యామ్ రోడ్స్ లో రూ.8 వేల కోట్ల స్కాం జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.
- వేల కిలోమీటర్ల హ్యామ్ మోడల్ రోడ్లకు రూ. 13 వేల కోట్లతో టెండర్ల పిలిచి మొబిలైజేషన్ క్రింద 10 శాతం రూ. 13 వందల కోట్లు ముందే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. మిగతా 2లో

### కేరళ ఎన్నికల కోసం
# అసెంబ్లీ ముగింపు

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కిందని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు ఆగ్ర హం వ్యక్తం చేశారు.
- ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి తొండలు, కండల భాష వాడారని ఎద్దేవా చేశారు.
- ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిన ప్రతీసారి ప్రతిపక్షంపై ఎదురుదాడి చేస్తూ గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందన్నారు.
- ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా నిర్వహిస్తుంటే కాంగ్రెస్ తట్టుకోలేకపోతున్నదన్నారు.
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, డాక్టర్ సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, విజయుడు, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా హాల్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

**చర్చించకుండా పారిపోయారు: హరీశ్‌రావు**

**అవినీతి మంత్రిని కాపాడేందుకు డైవర్షన్**

**హేట్ స్పీచ్ బిల్లు చివరి రోజు తెచ్చి..**



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కిందని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం మిగతా 2లో

### బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు



- కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో

# నాటో నుంచి వైదొలుగుతాం

తప్పుకోవడాన్ని తాను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన హింట్ ఇచ్చారు.మధ్యప్రాచ్యంలో యుద్ధం ముగిసిన తర్వాత కూడా నాటోలో కొనసాగడంపై పునరాలోచన చేస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆ ఆలోచన ఎప్పుడో దాటిపోయిందని ట్రంప్ సమాధానం ఇచ్చారు. అంటే నాటో నుండి బయటకు వచ్చేయడానికే ఆయన మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది.ప్రస్తుతం ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు నాటో దేశాలు మద్దతు ఇవ్వకపోవడంపై ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ముఖ్యంగా ఇరాన్ దిగ్బంధించిన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిపించే విషయంలో కూడా మిత్రదేశాలు సహాయం చేయకపోవడం ఆయనకు కోపం తెప్పించింది. నాటో అనేది ఒక 'కాగితపు పులి' అని, ఈ విషయం రష్యా అధ్యక్షుడు పుతిన్కు కూడా బాగా తెలుసని ట్రంప్ ఎద్దేవా చేశారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఇదే తరహాలో మాట్లాడుతూ, యుద్ధం తర్వాత నాటోతో సంబంధాలపై ఆలోచించాల్సి ఉంటుందని హెచ్చరించారుఇదే సమయంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్పై కూడా ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధంలో అమెరికాకు అండగా నిలవకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. బ్రిటన్ సైనిక శక్తిని తక్కువ చేస్తూ మాట్లాడిన ట్రంప్, ఆ దేశానికి అసలు నావికాదళమే లేదని ఎగతాళి చేశారు. బ్రిటన్ దగ్గర ఉన్న యుద్ధ విమాన వాహక నౌకలు కూడా పనిచేయవని, అవి చాలా పాతబడిపోయాయని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారుట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీశాయి. కాగా హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు కలిసి రావాలని చేసిన విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంపై నాటో దేశాలపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్న ట్రంప్.. వాళ్లు పిరికివాళ్లంటూ ఇటీవల విమర్శించిన విషయం తెలిసిందే.

## 35 దేశాలతో "హార్ముజ్" సమావేశం..

మిత్రదేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా ఈ యుద్ధంలో చేరే అవకాశం కనిపిస్తోంది.గల్ఫ్ దేశాల నుంచి ఆయిల్ ఎగుమతులు, ఆహారం దిగుమతులకు కీలకంగా ఉన్న "హార్ముజ్ జలసంధి" కేంద్రంగా యుద్ధం మారుతోంది. హార్ముజ్‌ను తెరిపించేందుకు, ఇరాన్ నియంత్రణ లేకుండా చేసేందుకు అమెరికా దాడులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే, తాజాగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ట్రంప్‌కు భారీ షాక్ ఇచ్చారు. తాము యుద్ధంలో పాల్గొనేది లేదని, తమకు యుద్ధంతో సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనికి బదులుగా హార్ముజ్ జలసంధిని తెరవడానికి "హార్ముజ్ సమ్మిట్"కు ఆతిథ్యం ఇస్తామని చెప్పారు. ఈ వివాదం పరిష్కారం అయ్యేలా మధ్యవర్తిత్వం చేస్తామని వెల్లడించారు. సుమారు 35 దేశాలతో ఒక సమావేశం జరుగుతుందని స్టార్మర్ చెప్పారు.ఇప్పటికే.. బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు తమకు సహకరించడం లేదని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాటో కూటమి దేశాలు సాయం చేయడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా బ్రిటన్‌ను టార్గెట్ చేస్తూ, దమ్ముంటే హార్ముజ్ వద్దకు వెళ్లి చమురు తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. ఇదే కాకుండా, నాటో నుంచి బయటకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్లు ట్రంప్ బాంబ్ పేల్చారు.

## 'రాబోయే నెలలు మాములుగా ఉండవు'

ఆంథోనీ అల్బనీస్ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఒత్తిడిని పెంచుతోందని, సామాన్య ప్రజలను ప్రభావితం చేస్తోందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని, అయితే ఇటువంటి ప్రపంచ సంక్షోభాన్ని ఏ ప్రభుత్వమూ పూర్తిగా తొలగించడం సాధ్యం కాదని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి తెలిపారు.ఈ సంక్షోభం ప్రతికూల ప్రభావాల నుండి దేశాన్ని కాపాడటానికి తమ ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ అనిశ్చిత పరిస్థితుల మధ్య, ఆస్ట్రేలియా ఈ సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కొంటుందని, ప్రజలు ఒకరికొకరు మద్దతుగా నిలవాలని కూడా ఆయన అన్నారు.ప్రభుత్వం జాతీయ ఇంధన భద్రతా ప్రణాళికను అమలు చేసిందని ప్రధానమంత్రి తెలిపారు. సుదీర్ఘకాలం పాటు ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భంలో దేశ అత్యవసర అవసరాలు తీర్చబడేలా చూడటమే ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

## తెలంగాణ పోరాటంలో 369మందిని కాంగ్రెస్ కాల్చి చంపింది

1969లో కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న 369 మందిని తుపాకులతో కాల్చి చంపిందని విమర్శించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. చివరి దశలో కూడా 1200 మంది ఆత్మ బలిదానంతో తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క ఎయిర్ పోర్టు మాత్రమే ఉందన్నారు. ఈ పరిస్థితి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలే కారణమని కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రాల విభజన తర్వాత ఏపీ ప్రజలు తమ రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి రావడం బాధాకరమన్నారు. విభజన తర్వాత రెండురాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావలసి ఉన్నా.. సమన్వయ లోపాలు ఉన్నాయన్నారు.

## ప్రజా సమస్యలపై మాత్రం తమ పార్టీ పక్షాన పోరాటం చేస్తూనే ఉంటాం

తాము చేసిన చట్టాలే తమక ఉరితాడు అవుతుందని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా న్యాయవ్యవస్థను బెదిరించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రెండు రోజుల క్రితం లోక్ సభలో మాట్లాడిన అమిత్ షా .. సల్వాజుడుంపై జస్టిస్ సుదర్శన్ రెడ్డి సభ్యుడిగా ఉన్న ధర్మాసనం తీర్పును తప్పుపట్టారు. అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలపై కూనంనేని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు హోంశాఖ స్థాయిలోని వ్యక్తికి తగవన్నారుఈ దేశంలో మావోయిజం లేకుండా చేశామని అమిత్ షా సంబరపడుతున్నారని కానీ మావోయిజనానికి మూలం కమ్యూనిజం అని, మావోయిస్టులు మా రక్తమేనన్నారు. అందువల్ల అందువల్ల మావోయిజాన్ని అంతం చేయలేరు అణిచివేయలేరన్నారు. మావోయిజాన్ని భౌతికంగా అంతం చేయగలరేమే కానీ ప్రశ్నించే తత్వాన్ని అంతం చేయజాలరన్నారు. కుల వ్యవస్థను కొనసాగించే కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు మత మార్పిడిపై తీర్పు ఇచ్చిందన్నారు. దక్షిణాదికి నష్టం చేకూరేలా డీలిమిటేషన్ చేస్తున్నారని దీనిపై మేధావులతో కమిటీ వేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో స్నేహంగా ఉన్నా ప్రజా సమస్యలపై మాత్రం తమ పార్టీ పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఓట్లు, సీట్ల కోసం కమ్యూనిస్టులు అర్రులు చాచేది లేదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో సీపీఐ ఆధ్వర్వాన జరిగిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## హ్యామ్ రోడ్స్‌లో కాంగ్రెస్ రూ.8 వేల కోట్ల స్కాం

హైదరాబాద్ : రోడ్ల అభివృద్ధి పేరిట తీసుకొస్తున్న కొత్త విధానం హ్యామ్ రోడ్స్ లో రూ.8 వేల కోట్ల స్కాం జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వేల కిలోమీటర్ల హ్యామ్ మోడల్ రోడ్లకు రూ. 13 వేల కోట్లతో టెండర్ల పిలిచి మొబిలైజేషన్ క్రింద 10 శాతం రూ. 13 వందల కోట్లు ముందే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. ఈ టెండర్‌లో ఎక్సెస్ టెండర్ వేసుకోవాలని ప్రభుత్వమే సలహాలు ఇవ్వడం దారుణమని వెల్లడించారు.తెలంగాణ పర్యాటకంహ్యామ్ మోడల్ రోడ్ల విషయంలో ప్రభుత్వం మరోసారి రివ్యూ చేసుకోవాలని సూచించారు. ఈ రోడ్లను జేఇంఫ్రా , బృందా ఇంఫ్రా కంపెనీలకు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు , ఈ కంపెనీలు ఆర్అండ్‌బీ లో పనులు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలు జోక్యం చేసుకొని హ్యామ్ మోడల్ రోడ్లలో జరుగుతున్న అవినీతిని కాపాడాలి, లేదంటే బీజేపీకి ఇందులో భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని అన్నారు.రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. గడిచిన రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ కనీసం మరమ్మతులు చేపట్టడం లేదని తెలిపారు. పంచాయతీ రాజ్ , ఆర్అండ్‌బీ రోడ్లు మోకాలు లోతు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్మూరు నుంచి భీంగల్ పోయే రోడ్డు , రెండు నియోజకవర్గాలకు మధ్య పెద్ద బ్రిడ్జి కూలిపోతే రిపేర్ చేయలేదని ఆరోపించారు.బడ్జెట్‌లో కేటాయింపులుంటున్నా నిధులు కేవలం 25శాతం మాత్రమే చేస్తున్నారని విమర్శించారు. అధికారులు ఆర్ అండ్ బీ నిధులు ఖర్చు చెయ్యడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరి వల్ల రోడ్ల మరమ్మతులకు,నిర్మాణాలకు కొత్తగా కాంట్రాక్టర్లు రావడం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రోడ్ల కోసం రూ. 25వేల కోట్లు ఖర్చు చేసిందని, దాదాపు ప్రతి సంవత్సరం 2, 600కోట్లు యావరేజ్‌న విడుదల చేశామని వివరించారు.

## బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు

కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు.కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాంకును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.

# వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

దాన్ని ఆదుకుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు చేరుస్తామని ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు వెల్లడించారు. వాటిపై ప్రభుత్వం వడ్డీ భరిస్తూ రూ.1329 కోట్లను చెల్లించిందని, తాజా బడ్జెట్‌లో వడ్డీ కోసం రూ.రెండున్నర వేల కోట్లను ప్రతిపాదించిందని, ఐదేళ్లలో రూ.10 వేల కోట్లను ప్రభుత్వం వడ్డీ మొత్తాన్ని భరిస్తుందని తెలిపారు. ఆర?టసీకి బకాయిల భారమున్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కారి?మక సంఘాల పునరుద్ధరణ అంశాలు తప్ప సంస్థకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను కొలిక్కి తెస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత ప్రయాణ పథకాన్ని విమర్శించే వారికి, ఆ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలే తిరుగుబాటు ద్వారా సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణ వసతికి సంబంధించి రూ.10 వేల కోట్ల మొత్తాన్ని ఆర?టసీకి రీయింబర్స్ చేయడానికి గుర్తుగా రూ. 10,000 కోట్ల మెగా చెక్కును మంత్రులు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్, ప్రేమ్‌సాగర్ రావు, మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సెర్ఫ్ సీఈవో దివ్య, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు సీహెచ్.వెంకన్న, ఖుస్రో షా ఖాన్ , రాజశేఖర్, పద్మశ్రీ పురస్కార గ్రహీత సునీతాకృష్ణన్ పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహించాలని జిల్లాల కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ప్రజా భవన్ నుంచి సాయంత్రం ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. తొలుత సీఎం సందేశం.. అటుపై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను వినిపించాలని తెలిపారు.

ఇప్పటికే తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు జూన్ 2 నుంచి అమలు కానున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వివరించాలని, ఇందుకోసం పౌర సంబంధాలు, సాంస్కృతికశాఖల సహకారం తీసుకోవాలని మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ సభల్లో ప్రజల ఫీడ్ బ్యాక్‌ను సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం' మహిళా సాధికారతకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉచిత బస్సు పథకం కింద ఇప్పటి వరకు 290 కోట్ల జీరో టికెట్లు (ఉచిత ప్రయాణంలో మహిళలకు ఇచ్చే టికెట్) ఇవ్వగా, రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం ప్రారంభించామని, దీంట్లో భాగంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటూనే, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఉచిత ప్రయాణ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతోందని, బస్సు చార్జీలలో మిగిలిన మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే వెసులుబాటు కలిగిందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. తాము హామీ ఇచ్చినట్లుగా ఈ ఐదేళ్ల కాలంలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణం అందిస్తామని, ఇప్పటికే రూ.57వేల కోట్లు చెల్లించామని తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే లక్షన్నర కోట్లు చెల్లించే పరిస్థితి కూడా రావచ్చన్నారు. హైదరాబాద్‌లో నిరుపేదలు నివసించే వాడల్లో మహిళా సంఘాలు పెద్ద సంఖ్య లో ఏర్పాటు చేస్తామని, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు నిధులు ఇచ్చి వారిని వ్యాపారస్థులను చేస్తామని ఉప ముఖ్యమంత్రి

హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామానికి కూడా ఆర్టీసీ బస్సు నడిచేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, యూనియన్ల ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, మిగతా ఏ సమస్యలు ఉన్నా.. కార్మికులు తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సులపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 2018 నుంచే ఆ బస్సుల వాడకం ఆర్టీసీలో ఉందని, దశల వారీగా పెరుగుతున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రతి రోజు సగటున 65 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, వారిలో 40 లక్షల మంది మహిళలేనని చెప్పారు. మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని చెబుతూ.. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకి ప్రభుత్వం తరపున మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు అందించిన రుణాలతో 4.78లక్షల మంది మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించారని తెలియజేశారు. ఉచిత ప్రయాణంతో మహిళలకు డబ్బులు మిగులుతున్నాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. ఉచిత బస్సు పథకం తమకు ఏ విధంగా సహాయపడుతుందనే విషయాన్ని పలువురు మహిళా ప్రయాణికులు వివరించారు. పేదలకు పెద్ద ఎత్తున నగదు బదిలీ జరుగుతోంది. గడిచిన 22 నెలల్లోనే ప్రభుత్వం పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు రూ.60,437 కోట్లను అందించింది. ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు గానూ రాష్ట్ర వ్యాప్తంగా 62.60 లక్షల మంది పింఛనుదారులకు రూ.2,724 కోట్లను విడుదల చేసింది. సీఎం పర్యటించనున్న నెల్లూరు జిల్లాలో 2.91 లక్షల మందికి రూ.128 కోట్లు, ఉదయగిరి నియోజకవర్గం లో 39,330 మందికి రూ.17.81 కోట్లు, వింజమూరు మండలంలో 5,484 మందికి రూ.2.47 కోట్లు పింఛన్ల రూపంలో అందనున్నాయి.

# కేరళ ఎన్నికల కోసం అసెంబ్లీ ముగింపు

చెప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి తొండలు, కండల భాష వాడారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిన ప్రతీసారి ప్రతిపక్షంపై ఎదురుదాడి చేస్తూ గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందన్నారు. ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా నిర్వహిస్తుంటే కాంగ్రెస్ తట్టుకోలేకపోతున్నదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, డాక్టర్ సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, విజయుడు, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా హాల్‌లో మంగళవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత సహాఅనేక అంశాలపై ఎలాంటి దిశా నిర్దేశం లేకుండానే ముగిశాయన్నారు. బడ్జెట్, బిల్లులను ఆమోదించుకోవాలనే రాజ్యాంగ అనివార్యత వల్లే సభను తూతూ మంత్రంగా నడిపారన్నారు. 19 అంశాలపై బీఆర్ఎస్ స్వల్పకాలిక చర్చల కోసం నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం ముందుకు రాలేదని, ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ లేవనెత్తిన ప్రశ్నలు చర్చకు రాకుండా సాగదీత ధోరణిలో సభ జరిగిందన్నారు. సీఎం ఢిల్లీ పర్యటనలు, డిప్యూటీ సీఎం సన్నద్ధత పేరిట, విరామం పేరిట గంటల కొద్దీ సభ వాయిదా వేశారని, కేరళ ఎన్నికల కోసం అసెంబ్లీ సమావేశాలను 30వ తేదీన హడావుడిగా ముగించారని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో సహా సభలో బయటపెడితే డైవర్షన్ రాజకీయాలు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. అవినీతి మంత్రిని కాపాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజుల పాటు సస్పెండ్ చేసి బిల్లులు, పద్దులు ఆమోదించుకున్నారన్నారు. కత్తుల కోలాటం ఆడుతాం.. తలలు తీస్తాం.. సామాజిక బహిష్కరణ చేస్తాం.. అంటూ కాంగ్రెస్ సభ్యుల మాటలను సీఎం పక్కన కూర్చుని ప్రోత్సహించారన్నారు. ఎమ్మెల్యేల వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెండేండ్లుగా సభలో వాడుతున్న భాషను కూడా ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చినా రూ.లక్ష కోట్లు కొట్టుకు పోయాయని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ పార్లమెంటులో కామెంట్లు చేస్తున్నారని, కేంద్ర మంత్రి వ్యాఖ్యలు అచ్చం రేవంత్ మాటల తరహాలోనే ఉండడం కాంగ్రెస్, బీజేపీ నడుమ ఉన్న ఫెవికాల్ బంధానికి నిదర్శనమన్నారు. ఒక దిశానిర్దేశం లేకుండా తూతూ మంత్రంగా అసెంబ్లీ సమావేశాలు ముగించారని, ఆరు గ్యారెంటీలపై స్పష్టత ఇవ్వలేదని మాజీమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చకు పారిపోయి, కేరళం ఎన్నికల కోసం అసెంబ్లీని అర్ధంతరంగా ముగించారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న 19 సమస్యలపై షార్ట్ డిస్కషన్ కోసం బీఆర్ఎస్ పక్షాన నోటీసులు ఇచ్చినా, ఏ ఒక్క అంశంపైనా ప్రభుత్వం చర్చకు రాలేదన్నారు. సభా సాంప్రదాయాలకు పూర్తిగా తిలోదకాలిచ్చారని.. నియమ నిబంధనలు, సభా మర్యాదలను, ప్రతిపక్షాల పట్ల కనీస గౌరవాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రజా సమస్యలపై సూటిగా సమాధానం చెప్పకుండా రేవంత్‌రెడ్డి తొండల భాష, కండల భాష వాడారని పేర్కొన్నారు. సభా నాయకుడి హోదాకు ఇది తగినది కాదన్నారు. ప్రభుత్వం డిఫెన్స్‌లో పడ్డప్పుడల్లా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగడం, గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరేమీ లేదన్నారు. సమయపాలన లేదని.. సభ అంటే గౌరవం లేదని.. శాసనసభను గాంధీభవన్‌లాగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఢిల్లీ నుంచి వస్తున్నారని ఏకంగా 4 గంటలు టీ బ్రేక్ ఇచ్చారని.. ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నారని 3 గంటల పాటు సభను ఆపి వెయిట్ చేయించారన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో సహా సభలో బయటపెడితే.. ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారన్నారు. అవినీతి నుంచి మంత్రిని కాపాడటానికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకున్నారన్నారు. హేట్ స్పీచ్ బిల్లును చివరి రోజు తెచ్చి ఎలాంటి చర్చ లేకుండానే ముగించారని తెలిపారు. గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజల చెవిలో పూలు పెట్టింది మీరే అని అన్నారు. దళితులపై రేవంత్‌రెడ్డిది కేవలం కపట ప్రేమ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు సభలో కత్తుల కోలాటం ఆడుతాం, తలలు తీస్తాం, సామాజిక బహిష్కరణ చేస్తాం అని పైల్వాన్ల భాష మాట్లాడుతుంటే.. సీఎం పక్కన కూర్చొని ప్రోత్సహించారని అన్నారు.

# ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు.ఈ పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నామని వెల్లడించారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేరళం పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి బుధవారం.. ఈ పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రైతు కోణంలో రూపొందించామని సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 2 నుంచి ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లవలసిన పనిలేకుండా తన ఇంటి నుంచే భూ సేవలు పొందే విధంగా పోర్టల్‌ను రూపొందించామని అన్నారు. రైతులు తమ భూమి హద్దులు తేల్చాలని సర్వే అధికారుల చుట్టూ తిరిగేవారని.. ఇప్పుడు ఎక్కడికీ వెళ్లకుండా ఇంటి నుంచే భూభారతి పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. రైతు లాగిన్ అయిన వెంటనే తనకు ఉన్న భూమి వివరాలు కనిపిస్తాయి. ఎన్నిఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు ఎంతచెల్లించాలో కనిపిస్తుంది.ఫీజు చెల్లించిన తర్వాత ఆ వివరాలు ఆ గ్రామంలో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ లాగిన్‌కు వెళుతుంది. ఆతర్వాత రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేస్తారు. తర్వాత ఏడు రోజుల్లోపు సర్వే తేదీని సదరు లైసెన్స్‌డ్ సర్వేయర్ ఖరారు చేయడమేగాక సర్వేకూడా రోవర్లతో పూర్తి చేస్తారు. దీనిని సిస్టమ్‌లో నమోదు చేశాక అది మండల సర్వేయర్ స్క్రూటినీకి వెళుతుంది.ఆపై మండల తహశీల్దార్ ఆమోదం పొందాక దరఖాస్తుదారైన రైతుకు ఎల్‌పిఎమ్, భూధార్ నెంబర్‌ల కేటాయింపు జరుగుతుంది. ఈ వివరాలు భూభారతి పోర్టల్‌లో కూడా నిక్షిప్తమవుతాయి. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ ఎమ్ ఎస్ అలర్ట్స్ పంపిస్తారు.

# పశ్చిమాసియా పరిణామాలపై రాజకీయ లబ్ధి కోసం పాకులాట

అస్సాంలో ఎన్డీఏ కూటమి వరుసగా మూడోసారి జయకేతనం ఎగురవేసి, ఘనమైన 'హ్యాట్రిక్' నమోదు చేయడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు.ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీపై ప్రధాని ఘాటు విమర్శలు చేశారు. అస్సాం ప్రజలు ఆ పార్టీని మరోసారి తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలతో ఎన్డీఏ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఓటములలో హ్యాట్రిక్ కొట్టడమే కాకుండా, వారి 'యువరాజు' ఓటముల్లో సెంచరీని పూర్తి చేసుకోబోతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రకటన తర్వాత జరిగిన తన మొదటి సభకు భారీగా తరలివచ్చిన జనసందోహమే ఎన్డీఏ విజయానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.అస్సాం అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన కీలక హామీలను మోదీ ఈ సందర్భంగా వివరించారు. 15 లక్షల కుటుంబాలకు 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' కింద పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల కోసం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించారు. లఖ్‌పతి దీదీ పథకం ద్వారా ఇప్పటికే మూడు లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందారని, రానున్న కాలంలో ఈ సంఖ్యను 40 లక్షలకు విస్తరిస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. 'అరుణోదయ' పథకాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.అస్సాంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి. అస్సాం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్)లతో కలిసి బీజేపీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. గత పదేళ్ల అభివృద్ధి మళ్లీ తమను అధికారంలోకి కూర్చోబెడుతుందని బీజేపీ భావిస్తుండగా, అధికారపక్షాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. మోదీ పర్యటనతో అస్సాం రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.కాంగ్రెస్ పార్టీ రాజకీయ రాబందులా వ్యవహరిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి పశ్చిమాసియా పరిణామాలను వాడుకుంటోందని మండిపడ్డారు. ఆ ఉద్రిక్తతలు మనపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్ థరాడ్ జిల్లా నానీ గ్రామంలో మోదీ పర్యటించారు.రూ.19,806 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఖేడ్‌బ్రహ్మ--హిమ్మత్‌నగర్--అసర్వా రైలుకు పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మోదీ ప్రసంగించారు. "కాంగ్రెస్ పుకార్లు వ్యాప్తి చేస్తోంది. ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద, గ్యాస్ ఏజెన్సీ ముందు క్యూ కట్టేలా చేస్తోంది. కాంగ్రెస్ నేతలు విచ్చిన్న రాజకీయాల్లో నిమగ్నమయ్యారు. పశి?చమాసియా యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధనం కొరత పెరిగిందని గుర్తుచేశారు.

# ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కార్డు కట్!

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు రేషన్ కార్డుల అంశం మారిందని, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదంటూ ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం 5 లక్షల రేషన్ కార్డులు ఇస్తే 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డులను తీసేసే ప్రయత్నం చేస్తోందని, ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారని, చిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారనే కారణంతో రేషన్ కార్డులు ఏరివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చిరుద్యోగులకు మేలు జరిగే రేషన్ కార్డుల ఏరివేసే పైశాచిక ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇవాళ బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె పలు అంశాలపై స్పందించారు.యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోలతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని కవిత ఆరోపించారు. డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగాలను తమవారికే ఇచ్చేలా జీవో నంబర్ 4 తీసుకొచ్చిందన్నారు. హీహెచ్?డీ?కి 25 మార్కులు వెయిటేజ్ ఇవ్వటం కూడా కుట్రలో భాగమేనన్నారు. గ్రూప్-1 లో ఏ విధంగా తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారో... ఇప్పుడు అదే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి నోటిఫికేషన్?కు ఏదో ఒక జీవో అడ్డం పెట్టి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. డీఎస్సీ కి జీవో నంబర్ 104, గ్రూప్స్ కు జీవో నంబర్ 29, పోలీసు ఉద్యోగాలకు జీవో నంబర్ 46, గురుకులాలకు జీవో నంబర్ 81 లు అడ్డంకిగా ఉన్నాయన్నారు.వెంటనే ఈ జీవోలను రివ్యూ చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరుద్యోగులను సమాయాత్తం చేసి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ యువతను కాంగ్రెస్ తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుందని రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చెబితే నమ్మరని రాహుల్ గాంధీతో అశోక్ నగర్?లో హామీ ఇప్పించారు. రాష్ట్రంలో 30 నుంచి 40 లక్షల కుటుంబాల్లో విద్యార్థులు పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్నారు. నేను తొక్కుకుంటూ పైకి వచ్చాను అంటూ ముఖ్యమంత్రి చెబుతుంటారు. నిజంగానే నిరుద్యోగుల నెత్తి మీద కాలు పెట్టి తొక్కుకుంటూ మీరు అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. నోటిఫికేషన్లు వేసే వరకు ప్రభుత్వంతో ఫైట్ చేస్తామని ఇంతమంది నిరుద్యోగుల కన్నీటి గాథలు ఇలా ఉంటే... ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం ఆటలు ఆడుతున్నారంటే నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం చాలా లైటర్ వే లో ఆలోచిస్తోందని అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక బాలింతలకు డబ్బులు, కిట్?లు ఇవ్వటం మానేసిందని అంగన్?వాడీలకు జీతాలు కూడా సరిగా ఇవ్వటం లేదన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ఏడు వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే ఇవ్వటం లేదు. కానీ మూసీకి మాత్రం 7 వేల కోట్లు కేటాయించారని ఆరోపించారు. హామీ ఇచ్చిన విధంగా 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. 9 నెలల క్రితం పెట్టిన నర్సింగ్ ఎగ్జామ్ ఫలితాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని ఇన్ని లక్షల మంది ఎఫెక్ట్ అయ్యే జీవోల మీద రివ్యూ చేసే సమయం ఈ ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఈ ప్రభుత్వం 5 లక్షల రేషన్ కార్డులు ఇస్తే 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డులను తీసేసే ప్రయత్నం చేస్తోందని, ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారని, చిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారనే కారణంతో రేషన్ కార్డులు ఏరివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చిరుద్యోగులకు మేలు జరిగే రేషన్ కార్డుల ఏరివేసే పైశాచిక ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర పూజలు

-భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్న మిరియాల ప్రీతం ఎమ్మెల్యే ప్రముఖులు



శేరిలింగంపల్లి,( లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్‌లోని జగద్గురు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం, పిజెఆర్ ఎంక్లేవ్ రోడ్, దీప్తి శ్రీ నగర్ ప్రాంతంలో శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం (ఉత్తర ఫల్గుణి) సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తుల అధిక సంఖ్యలో హాజరుతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ పూజలో పాల్గొన్నారు, ఆలయ కమిటీ సభ్యులు సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. భక్తులందరూ అయ్యప్ప స్వామిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర పూజలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యతను బలపరుస్తున్నాయి. ఇటువంటి పూజా కార్యక్రమాలు స్థానికంగా భక్తి భావనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రముఖులు పాల్గొనడం వల్ల కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ గురుస్వామి హాజీరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.దిలీప్, ప్రశాంత్, రజనీకాంత్, అజయ్, నరేష్, సురేందర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్.. మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీకి

-కేంద్రం ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించిన..బోయిన మహేష్ యాదవ్






హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఏప్రిల్ నెలలోనే మూడు నెలల (ఏప్రిల్, మే, జూన్) బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ఏప్రిల్ నెలలో 30 రోజుల పాటు కొనసాగనుంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం అందించనున్నారు. దీంతో మూడు నెలలకు ఒక్కో వ్యక్తికి 18 కిలోల బియ్యం లభించనుంది. నాలుగు మంది ఉన్న కుటుంబానికి మొత్తం 72 కిలోలు, ఐదు మంది ఉన్న కుటుంబానికి 90 కిలోల బియ్యం అందుతుంది. అంత్యోదయ కార్డు కలిగిన కుటుంబాలకు మూడు నెలలకు 105 కిలోల బియ్యం అందజేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా వేసవి కాలంలో ప్రజలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు రేషన్ సరఫరాలో సౌలభ్యం కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హఫీజ్ పేట బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం సానుకూల ఫలితాలు ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే కాలంలో రేషన్ కోసం తరచూ బయటకు రావాల్సిన అవసరం తగ్గించడం ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. మూడు నెలల కోటాను ఒకేసారి ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు సౌకర్యం కలగడంతో పాటు రేషన్ దుకాణాల వద్ద రద్దీ తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. అయితే, ఒకేసారి పెద్ద మొత్తంలో బియ్యం నిల్వ ఉంచుకోవాల్సిన అవసరం ఉండటం వల్ల కొంతమంది లబ్ధిదారులకు నిల్వ సమస్యలు ఎదురయ్యే అవకాశం కూడా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఏప్రిల్ 10 లోపు మైనార్టీ అభ్యర్థులు వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి.... జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్

ఖమ్మం, ఏప్రిల్ - 02:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ (ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీకులు) అభ్యర్థులకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కోర్సులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, టైలరింగ్ కోర్సుల్లో 3 నెలల పాటు వృత్తి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్ విద్యార్హత కలిగి ఉండాలనీ, టైలరింగ్ కోర్సుకు పదవ తరగతి లోపు విద్యార్హత ఉంటే సరిపోతుందని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు (10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బి.టెక్), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించవలసి ఉంటుందని అన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఖమ్మం పట్టణంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదురుగా, గ్రాండ్ గాయత్రి ప్రక్కన ఉన్న నిముసుమే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో అందజేయాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఏప్రిల్ 10గా నిర్ణయించినట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 9704003002, 9652571759 మొబైల్ నంబర్ల నందు సంప్రదించవచ్చని తెలిపారు .

## నిర్మాణ కార్మికులకు స్కిల్ సర్టిఫికేషన్ & విదేశీ ఉద్యోగావకాశాలు జిల్లా స్థాయిలో గుర్తింపు ప్రక్రియ ప్రారంభం.

ఖమ్మం :లోకల్ గైడ్ :తెలంగాణ లేబర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు రాష్ట్రంలోని నమోదైన నిర్మాణ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచే లక్ష్యంతో రెండు కీలకమైన కార్యక్రమాలను చేపట్టింది.

### కార్యక్రమం 1 ఆర్ పి ఎల్ సర్టిఫికేషన్ & విదేశీ ఉద్యోగాలు:

మేస్త్రీ పని, బార్ బెండింగ్, ఎలక్ట్రికల్, వెల్డింగ్ వంటి నిర్మాణ రంగ వృత్తులలో అనుభవం ఉన్న నమోదికార్మికులను గుర్తించి, వారికి రికగ్నిషన్ ఆఫ్ ప్రయర్ లెర్నింగ్ పద్ధతిలో అధికారిక నైపుణ్య సర్టిఫికెట్లు అందించాలని నిర్ణయించారు. ఈ సర్టిఫికేషన్ ద్వారా అర్హత పొందిన కార్మికులకు విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రణాళిక రూపొందించారు.

### కార్యక్రమం 2 కార్మికుల పిల్లలకు విదేశీ ఉద్యోగావకాశాలు:

నమోదిత కార్మికుల పిల్లలు లేదా ఆధారపడిన వ్యక్తులు 18 నుండి 30 సంవత్సరాల వయసు, కనీసం 8వ తరగతి చదువు ఉన్నవారిని కూడా గుర్తించాలని ఆదేశించారు. వీరికి భాషా శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ ద్వారా విదేశీ ఉద్యోగాలకు సిద్ధం చేయాలని నిర్ణయించారు.

### జిల్లా స్థాయి అధికారులు పై రెండు కేటగిరీలకు చెందిన అభ్యర్థుల వివరాలు

1. పేరు, 2. ఆధార్ నంబర్, 3. మొబైల్ నంబర్, 4. వృత్తి/చదువు, 5. విదేశాల్లో పని చేసే సుముఖత వంటి వివరాలతో జిల్లావారీ డేటాబేస్ తయారు చేసి, బోర్డు కార్యాలయానికి సమర్పించాలి.ఈ కార్యక్రమం నిర్మాణ కార్మికులకు మరింత మెరుగైన జీవనాన్ని, సురక్షితమైన వలసను, కుటుంబ సంక్షేమాన్ని నిర్ధారించే దిశగా చేపట్టిన ముఖ్యమైన చొరవ అని, ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలనే భవన నిర్మాణ కార్మికులు మరియు వారి పిల్లలు వారి పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని స్పెషల్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీమతి పమేలా సత్పతి తెలిపారు.-- కే విజయభాస్కర్ రెడ్డి ఉప కార్మిక కమిషనర్ ఖమ్మం

## ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 37వ డివిజన్‌లో వార్డు సభ



ఖమ్మం :లోకల్ గైడ్ :ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్‌లో పాత మున్సిపల్ కార్యాలయం వార్డు సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్దకు పాలనను తీసుకువెళ్తున్నామని పేర్కొన్నారు.అలాగే అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలను కోరారు. అనంతరం ఉప మేయర్ దంపతులు మేయర్, కమిషనర్ గార్లని శాల తో సత్కరించారు. కార్యక్రమంలో వారితోపాటు ఎలక్ట్రికల్ డి ఈ రామారావు, బస్తీ దావకాన డాక్టర్లు, ఆర్ ఓ వెంకట లక్ష్మి,వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

## ఈసీఈలో శివప్రసాద్‌కు పీహెచ్.డీ. అర్హత



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్: గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి, గీతం అధ్యాపకుడు వి. శివప్రసాద్ నాయక్ డాక్టరేట్ (పీహెచ్.డీ.) పట్టాకు అర్హత సాధించారు. 'సబ్-6 గిగాహెర్ట్జ్ అనువర్తనాల కోసం సూక్ష్మ, సబ్‌స్ట్రేట్-సమాకలిత తరంగమార్గ ఆధారిత ఎంఐఎంఓ యాంటెన్నాల నూతన రూపకల్పన, అమలు' అనే అంశంపై ఆయన తన పరిశోధన నిర్వహించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజునాథా చారి మార్గదర్శకత్వం వహించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో, ఈ అధ్యయనం సబ్-6 గిగాహెర్ట్జ్ 5జీ అనువర్తనాల కోసం అధిక పనితీరు గల సూక్ష్మ యాంటెనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. సబ్‌స్ట్రేట్ ఇంటిగ్రేటెడ్ వేవ్ గైడ్ (ఎస్ఐడబ్ల్యూ), హాఫ్-మోడ్ (హెచ్ఎంఎస్ఐ డబ్ల్యూ), క్వార్టర్-మోడ్ (క్యూఎంఎస్ఐడబ్ల్యూ) వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించి, గెయిన్ మరియు బ్యాండ్‌విడ్త్‌లో ఎలాంటి రాజీ లేకుండా యాంటెనా పరిమాణాన్ని తగ్గించడం ఈ పరిశోధన ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రతిపాదిత మల్టీ-పోర్ట్ ఎంఐఎంఓ యాంటెనాలు మల్టీ-బ్యాండ్ ఆపరేషన్లకు మద్దతు ఇస్తూ, అధిక గెయిన్, విస్తృత బ్యాండ్‌విడ్త్, బలమైన పోర్ట్ ఐసోలేషన్, అధిక డైవర్సిటీ, తక్కువ ఎన్వలప్ కోరిలేషన్ వంటి విశేష పనితీరును ప్రదర్శిస్తాయని వివరించారు. డాక్టర్ శివప్రసాద్ మూడు అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు, స్కోపస్‌లో ఇండెక్స్ చేసిన ఏడు కాన్ఫరెన్స్ పత్రాలు సమర్పించారు. అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పత్ర పురస్కారాన్ని కూడా అందుకున్నారు. శివప్రసాద్ పీహెచ్.డీ. అర్హత సాధించినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని, తదితరులు అభినందనలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఆహార నాణ్యతపై కలెక్టర్ ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 2:సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అన్నం, పప్పు, బెండకాయ కూర, రసం, పెరుగు వంటి ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు.కూరల నాణ్యత సరిగా లేకపోవడంతో పాటు తయారు చేసిన ఆహారం సుమారు 40 మంది విద్యార్థులకు సరిపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల హాజరు ఆధారంగా సరైన కొలతలో ఆహార సరుకులు వినియోగించి, తగినంత పరిమాణంలో రుచికరంగా వంటలు చేయాలని సూచించారు. ఏదో ఒక కూరతో సరిపెట్టడం అసహ్యం అని హెచ్చరించారు.కూర సరిపడా వండకపోవడంపై హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిసిఒకు ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థుల భోజనం, వసతి, విద్య విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హాస్టల్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.

## గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ పసుపులేటి వీరబాబు చొరవ

ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా కొత్త గ్రంథాలయం

పుస్తకాలు అందించి దాతలు ముందుకు రావాలి : వీరబాబు





సుజాత నగర్ : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సర్వారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ప్రత్యేక చొరవ తీసుకుని రీడింగ్ రూమ్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ, గ్రంథాలయాలు దేవాలయాల వంటి వనరులని, వాటిని వినియోగించుకోవడం ద్వారా మనిషి మంచి ఆలోచనలతో ఎదగగలడని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని ఆయన సూచించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ కుమారి సహకారం అందించారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కావడం సంతోషకరమని సర్పంచ్ సునీత తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా, ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే దాని ప్రాముఖ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.దాతలు ముందుకు వచ్చి పుస్తకాలు అందించి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని వీరబాబు పిలుపునిచ్చారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ, గ్రంథాలయాల అభివృద్ధిలో వీరబాబు చేస్తున్న కృషి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, సహకార సంఘం మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కార్యాలయ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోనేరు అభివృద్ధికి పూజ




నారాయణపేట ఏప్రిల్ 2 లోకల్ గైడ్ ::మాగనూరు మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయం కోనేరు అభివృద్ధి చేయడా నికి మంత్రి వాకిటి. శ్రీహరి ముందుకొచ్చారు, గత సంవ త్సరం ఇచ్చిన హామీ మేరకు గురువారం మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో కోనేరు చుట్టూ రౌండ్ గ్రిల్స్ వెయడానికీ ఉప సర్పంచ్ పెద్దింటి రాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంద్ గౌడ్ ,సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, నల్ల గట్టు మారేమ్మ అలయ కమిటీ చైర్మన్ పుంజనూర్ ఆంజనేయులు, పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ కోశాధికారి కృష్ణయ్య ఆలయ పూజారి ప్రభు ,దండు వాబ య్య, వేల్డర్ శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి మూల సూత్రాలు హనుమంతుడి జీవితం. వీరపట్నం విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ బైక్ ర్యాలీ.



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2(లోకల్ గైడ్ )వీరపట్నం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గురువారం వీరపట్నం నడిగడ్డ ఈశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం నుండి విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా వీరపట్నం నగర్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ... హనుమంతుడు రామదూత, శక్తి, బుద్ధి, వినయం మూర్తి, ఆయన గమ్యం లంకాదహనం, సీతాన్వేషణ మార్గం సేవసమర్పణ. సముద్రాన్ని దాటే ముందు తన శక్తిని అంచనా వేసుకున్న తీరు జాంబవంతుడు గుర్తుచేయటం స్వశక్తి వాస్తవిక అంచనా లంకలో అశోకవనంలో సీతను కలిశాక, తాను రాముణ్ణి కాదని చెప్పి, రామ నామమే శక్తి అని చాటాడు. హనుమంతుడు ఒక్క వ్యక్తి కాదు, సంకల్ప సేవ, బుద్ధి, కలయిక, ఆ స్ఫూర్తితో నిత్య జీవితంలో, సమాజ సేవలో ముందుకు వెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పొగాకు సత్తిరాజు గౌడ్, బస్వాపురం మురళి, కార్తీక్, ముత్యాలు, శివకుమార్ బొగ్గవరపు రమేష్, మనికంఠ, యాదవ్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో 30 అడుగుల రోడ్డు కోసం గ్రామసభలో అధికారులకు వినతిపత్రం



బూర్గంపాడు : లోకల్ గైడ్ :బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పరిధిలోని రామభద్ర ఐటీఐ కాలేజీ నుండి గాంధీనగర్ కాలనీ వరకు 30 అడుగుల బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ గ్రామసభలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.గురువారం నిర్వహించిన గ్రామసభలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ సమక్షంలో ప్రత్యేక అధికారికి ఈ వినతిపత్రం అందజేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే విద్యార్థులు, రైతులు మరియు గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ రహదారి నిర్మాణం కోసం గతంలో కూడా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు చుక్కపల్లి బాలాజీ, సీపీఐ జిల్లా నాయకుడు పేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి: పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2 (లోకల్ గైడ్): గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, పీడిత వర్గాల కొరకు పోరాటాలు చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, బిసి, మైనారిటీల సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, డీఈవో భోజన్న, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

-తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించడం అత్యంత అవసరమని తెలిపారు. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి,శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా నేటితరం యువత హనుమంతుని జీవన విధానాన్ని అనుసరించి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి గ్రామసభలే బలమైన వేదిక: స్పెషల్ ఆఫీసర్ అంబిక



మిడ్జిల్ ఏప్రిల్ 2(లోకల్ గైడ్ ):ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహణమిడ్జిల్ మండల పరిధిలోని పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ అంబిక ముఖ్య అతిథిగా హాజరై గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామసభలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని, ప్రతి ఒక్కరూ పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలు నేరుగా వెల్లడించే వేదికలుగా గ్రామసభలు నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే గ్రామసభలలో చర్చలు, పారదర్శకత అవసరమని స్పష్టం చేశారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు పై గ్రామస్తులతో చర్చించి వారి సూచనలు స్వీకరించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, పథకాల ఎంపిక, స్వచ్ఛత, తాగునీటి సమస్యలు, రహదారుల పరిస్థితిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శైలజ మాట్లాడుతూ గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. అంగన్వాడి టీచర్ మాధవి, ఆశ వర్కర్ సుగుణ గ్రామంలోని ఆరోగ్య, పోషణ సేవలపై వివరాలు అందించారు.సర్పంచ్ రాజు నాయక్ మరి మరియు ఉప సర్పంచ్ శ్రీను నాయక్ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వార్డ్ మెంబర్లు భాస్కర్ నాయక్, ఉన్ని, రంగమ్మలు తమ తమ వార్డుల సమస్యలను గ్రామసభలో ప్రస్తావించారు.గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను తెలియజేసి అధికారుల నుండి హామీలు పొందారు. గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ శంకర్ నాయక్, నాయకులు మధు నాయక్ లక్ష్మణ్ నాయక్ వెంకటేష్ నాయక్ శంకర్ నాయక్ కృష్ణా నాయక్ గణేష్ నాయక్ రేఖ నాయక్ గణేష్ నాయక్ గోరియానాయక్ రాజు నాయక్ గ్రామస్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 9 వ వార్డు లోవార్డు కౌన్సిలర్ చారులత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న పట్టణ టిడిపి

అధ్యక్షులు మల్లాది హనుమంతరావు,ఉపాధ్యక్షులు మేడా వెంకటేశ్వర రావు,కార్యక్రమం లో వారు మాట్లాడుతూ వార్డు లో ఉన్న సమస్యలను వివరించారు.



మధిర :లోకల్ గైడ్ :మధిర హనుమాన్ కాలాని లో కొద్దిపాటి వర్షం కురిసినా కాలనివాసులు ఇండ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదని, వార్డు లో ఉన్న టీచర్స్ కాలని,మరియు రెడ్డి గార్డెన్స్ ఏరియాలో ఉన్న రోడ్లున్ని బురదమయంగా ఉన్నాయని,చాలా కాలంగా ఇందిరమ్మ ఇళ్లు కోసం ఎదురు చూస్తున్నారని,వికలాంగుల ఫెన్సాన్ కోసం ఎదురుచూస్తున్నారని,పారిశుధ్య పనులు సక్రమంగా జరగట్లేదని,సూచించారు. ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ చారులత గార్ని కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ చెరువు బజార్‌లో అభివృద్ధి పనులకు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు.మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.30 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు కూడా మెరుగవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ గారు, డివిజన్ నాయకులు అసద్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్థరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్థరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నవీన్ , నాగార్జున పాల్గొన్నారు .,,,,,,,,,జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నవీన్ , నాగార్జున పాల్గొన్నారు

## వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2 (లోకల్ గైడ్) వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్, మోచి గల్లి లో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని, ప్రజలంతా ఆ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా నిర్ణిత వ్యవధిలోపు వార్డు సభలు ఏర్పాటు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలాన్ని అర్హులైన వారందరూ పొందాలని చెప్పారు. గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. స్థానిక ప్రజలు వివిధ పథకాల రూపంలో పొందిన లబ్ధి వివరాలు చదివి వినిపించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం, ఇటీవలి జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడానికి గాను విశిష్ట కృషి చేసిన కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు శాలువాలతో సన్మానించి ,అభినందనలు తెలియజేశారు. ఈ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, గణేష్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక ప్రజలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు...

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్



బోనకల్, ఏప్రిల్ -02:లోకల్ గైడ్ :ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ



పెడుతుందని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుల క్రాంతికుమార్ లక్ష్మీ జానకీ దంపతుల కొత్త ఇంటిని ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూగృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం రావుల క్రాంతికుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చింతీరల రవికుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుభీర్ మండల కేంద్రంలో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర.




నిర్మల్ జిల్లా లోకల్ గైడ్ :కుభీర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన శ్రీ వీర హనుమాన్ జన్మోత్సవ శోభాయాత్ర కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శోభాయాత్రలో ఎమ్మెల్యే గారు పాల్గొని భక్తులతో కలిసి శ్రీ హనుమాన్ స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, హనుమాన్ స్వామి భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజలలో సత్సంకల్పాలను పెంచుతాయని తెలిపారు. అలాగే మండల అభివృద్ధి కోసం, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## దుద్దెడ గ్రామంలో ప్రజపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామసభకలెక్టర్ సంక్షేమ పథకాలపై అవగాహన, గ్రామాభివృద్ధికి తీర్మానాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 2:కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పంపించిన సందేశాన్ని గ్రామస్తులకు చదివి వినిపించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. దుద్దెడ గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుల వారీగా వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలను సభలో పంచుకున్నారు. గ్రామంలో సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించడం, పంట మార్పిడి విధానం పాటించడం, కోతుల బెడద నివారణ, అర్హులైన పేదలకు పథకాలు అందించడం వంటి అంశాలపై గ్రామస్థులు తీర్మానాలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు దశల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు జిల్లాలోని 508 గ్రామపంచాయతీల్లో గ్రామ సభలు, ఐదు మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనతో పాటు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పోషణ కోసం జూన్ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ఉదయం అల్పాహారం పథకాలు



అమలు చేయనున్నట్లు చెప్పారు. దివ్యాంగ విద్యార్థులకు వాహన సౌకర్యం, కుటుంబ జీవిత బీమా కార్యక్రమాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ఎంపీడీవో, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా 131 డివిజన్ అంబేద్కర్ నగర్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరై పూజలు నిర్వహించిన జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)హనుమాన్ జయంతి సందర్భంగా 131 డివిజన్ అంబేద్కర్ నగర్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరై పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్ఈ కార్యక్రమంలో సార దిలీప్ గౌడ్, కిషోర్ చారి,జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూఅన్నివేళలా అన్ని సమస్యల్లో సదా మీ తోడై ఉంటానని తెలిపారు.

## భద్రగిరి మార్ట్ దళారుల బెడదకు చెక్ నేరుగా మార్కెట్కు రైతుల ఉత్పత్తులు

ఉత్పత్తుల సరఫరా వివరాలు నమోదు చేయాలని రైతులకు పిలుపు : ఐటీడీఏ పీవో బి రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :సేంద్రియ వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్కు అందించి గిట్టుబాటు ధర పొందవచ్చని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. సేంద్రియ పంటలు పండిస్తున్న గిరిజన రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తాము పండించిన ఉత్పత్తులను ఎంత మోతాదులో సరఫరా చేయగలరో ముందుగానే నిర్ణయించుకుని, మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా విక్రయించాలని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ వివరాలను ఐటీడీఏ కార్యాలయంలోని అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి (వ్యవసాయ విభాగం) ఉదయ్ కుమార్ను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు 9581810020 ఫోన్ నెంబర్ ద్వారా లేదా భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ను ప్రత్యక్షంగా సందర్శించి వివరాలు అందించవచ్చన్నారు. ఆసక్తిగల గిరిజన రైతులు తాము పండించిన సేంద్రియ ఉత్పత్తులను భద్రగిరి మార్ట్కు సరఫరా చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని ప్రాజెక్టు అధికారి కోరారు.'

## జాజాపూర్ లో ఘనంగా జట్టీ హనుమాన్ జయంతి ఉత్స వాలు

### చిన్నారులను తులాభారం చేసి మొక్కులు తీర్చుకున్న భక్తులు





నారాయణపేట ఏప్రిల్ 2: లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం జట్టీ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల సందర్భంగా ఉదయం ఆలయంపై కాషా య ధ్వజారోహణం చేశారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం,విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలునిర్వహించారు.లోకకళ్యాణం కోసం హోమం జరిపారు.కాగా స్వామి వారి అనుగ్రహంతో సంతానం కలిగిన భార్యా భర్తలు తమకు కలిగిన సంతానం చిన్నారులకు స్వామి వారి ఆలయం ముందు బంగారం(బెల్లం)తో నాణేలతో,లడ్డు తో తులాభారం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాల్లో జరిపే హోమంలో కూర్చుని సంతానం కలగాలని మొక్కుకున్న భార్య భర్తలు వచ్చే ఉత్సవాల నాటికి స్వామివారి అనుగ్రహంతో సంతానం కలుగుతుందన్న విశ్వాసం స్వామివారి భక్తులకు ఉంది.ఈ సారి అలా సంతానం కలిగిన 63 మంది చిన్నారులకు స్వామి వారి ముందు తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాలకు స్థానిక భక్తులతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు.నిర్వాహకులు భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు.

## వార్డులో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని కౌన్సిలర్ నివేదిక



నారాయణపేట ఏప్రిల్ 2:లోకల్ గైడ్ :నారాయణపేట పట్టణంలోని మూడవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో కౌన్సిలర్ కాక ర్ల నారాయణమ్మ వార్డులో నెలకొన్న సమస్యలను అధి కారుల దృష్టికి తీసుకువచ్చా రు.వార్డులో సిసి రోడ్లు అలా గే మురుగు కానులను నిర్మిం చాలని మిషన్ భగీరథ తాగు నీటి పైప్ లైన్ లను వార్డులో ని ప్రజలకు అందించాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా వార్డులో విద్యుత్ సమస్య చాలా తీవ్రంగా ఉందని ఆమె అధికారుల దృష్టికి తీసుకువచ్చారు మూడో వార్డులో గతంలో స్తంభాలు వేశారు కానీ ఆ స్తంభాలకు వైర్లను బిగించడంలో విద్యు త్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె అధికారులకు వివరించా రు.దీంతో పాటు వార్డులో రోడ్లు గుంతల మయంగా మారడంతో తన సొంత ఖర్చులతో మట్టి వేసి రోడ్లను బాగు చేశానని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో చాలామంది వితం తులు వికలాంగులు ఉన్నార ని వారికి ప్రభుత్వం నుండి పింఛన్ వచ్చే 57 సంవత్సరా లు పైబడిన వారికి పింఛన్ వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వార్డును నారాయణపేటలో ఆదర్శం గా చూపించాలని తపనతో నేను పని చేస్తున్నానని అధికారులకు విన్నవించారు అధికారులు పరిష్కరించే దిశగా మీరు చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన అధికారులు తోపాటు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నా రు

## ప్రజాపాలన వార్డు సభలపై అధికారుల నిర్లక్ష్యం. ఎండి.సలీం

నారాయణపేట ఏప్రిల్ 2:లోకల్ గైడ్ :నారాయణపేట మున్సిపా లిటీ పరిధిలోని 7, 8 వవార్డులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం భాగంగా పట్టణం లో వార్డ్ సభలను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఉదయం నిర్వహించాల్సిన వార్డ్ సభల గురించి ప్రజలకు అధికారు లు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం వల్ల ప్రజలు సభలకు దూర మయ్యారనీ అన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రభుత్వం ఏర్పా టు చేసిన కార్యక్రమాన్ని అధికారులే ఉద్దేశపూర్వ కంగా భ్రష్టుపట్టించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.నారాయణపేట మున్సిపాలి టీ పరిధిలోని అనేక వార్డుల లో ఇదే పరిస్థితి కొనసాగు తుండటం బాధాకర మని అన్నారు.,కొన్ని వార్డ్ లలో నిర్వహించిన వార్డ్ సభలో తాగునీరు లాంటి కనీస సౌక ర్యాలు కూడా కల్పించలేద ని,సరైన టెంట్లు, కుర్చీలు కూడా వేయలేదన్నా రు.నారాయణపేట మున్సి పాలిటీలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీ లకు చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండ డం వల్ల అలాంటి వారికి మున్సిపల్ కమిషనర్ వార్డ్ సభలకు వార్డ్ ఇంచార్జి అధికారులుగా నియమించ డం తో వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా పని చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నిర్ల క్ష్యానికి బాధ్యులైన అధికా రులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని,అవసరమైతే సస్పెండ్ చేసి ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## నేడు పేట జిల్లా కేంద్రంలో హిందూ సమ్మేళనం

నారాయణపేట ఏప్రిల్ 2లోకల్ గైడ్ :: నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3 వేరు వేరు ప్రాంతాల్లో ఈ నెల 3న సాయంత్రం 5 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో హిం దూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.హిందూ సమ్మేళన సమితి మార్కండేయ బస్తి ఆధ్వ ర్యంలో సరాఫ్ బజార్ బసవేశ్వర స్వామి దేవాల య వద్ద నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కూర జయదేవ్, అలాగే శ్రీగిరి అష్టలక్ష్మి క్షేత్రం వ్యవస్థాపకులు పూజ ఆచార్య కృష్ణానంద స్వామి హాజరుకానున్నారు. అలాగే మహంకాళి బస్తి ఆధ్వర్యం లో స్థానిక అంబ భవాని దేవాలయం వద్ద జరిగే హిందూ సమ్మేళన కార్యక్ర మానికి ముఖ్యవక్త గా ప్రాంత కార్యకారిణి అన్నదానం సుబ్రహ్మణ్యం, నేరేడుగం సిద్ధ లింగేశ్వర మఠం పంచమసిద్ధ లింగ మహాస్వామి రాను న్నారు. శ్రీరామ బస్తి ఆధ్వ ర్యంలో శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే హిందూ సమ్మేళన కార్యక్ర మానికి ముఖ్య వక్తగా విభాగ కార్యవాహ పత్తి కొండ రాము, బిజ్వార్ అంబాత్రే య క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. హిందూ సమ్మే ళన కార్యక్రమానికి సంబం ధించి ఆయా బస్తీలలో ఇప్పటికే కరపత్రాల పంపిణీ కార్యక్రమం పూర్తయిందనీ తెలిపారు. బస్తీల నుంచి హిందూ సంస్కృతి సాంప్ర దాయాలు ఆధ్యాత్మికతను పెంపొందించే భజన సంకీర్త నలతో కోలాట ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో హిందూ సమ్మేళన కార్యక్ర మానికి హాజరయ్యేలా హిందూ సమ్మేళన సమితి ఉత్సవ కమిటీ కార్యాచరణ రూపొందించింది. ఈ సంద ర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ అన్ని బస్తీల నుంచి మహిళలు, యువత, విద్యా ర్థులు, మేధావులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా హిందూ ధర్మ పరిరక్షణకై కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

## అక్షర భవిష్యత్తుకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ

### దివ్యాంగ విద్యార్థిని దత్తత



నారాయణపేట ఏప్రిల్ 2 :లోకల్ గైడ్ : నారాయణపేట జిల్లా జిల్లాలో దామరగిద్ద మండ లం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని అక్షర దీనస్థితిని చూసి చలిం చిన ఉపాధ్యాయుడు బాల కృష్ణ ఆమె విద్యా బాధ్య తలను స్వీకరిస్తూ దత్తత తీసుకున్నారు. పత్రికలలో అక్షర ఎదుర్కొంటున్న కష్టాల గురించి చదివిన ఆయన, వెంటనే స్పందించి ఆమెకు అండగా నిలవాలని నిర్ణయిం చుకున్నారు.గురువారం అన్నాసాగర్ గ్రామాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన బాలకృష్ణ, అక్షర తల్లిదండ్రులైన వెంకటమ్మ, హనుమంతును కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా అక్షర కాళ్లకు చెప్పులు తొడిగించి, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందజేశారు. అక్షర భవిష్యత్తులో ఎంతవరకు చదువుకోవాలని ఆశిస్తే అంతవరకు అయ్యే పూర్తి విద్యా ఖర్చులను తానే భరిస్తానని ప్రకటించారు.బాలకృష్ణ చేసిన ఈ గొప్ప కార్యానికి గుర్తింపుగా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఉషనప్ప, ఉపాధ్యా యుడు ఆలీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ గౌడ్, వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం, భీములు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని బాలకృష్ణను అభినందిం చారు. ఒక విద్యార్థిని భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నాసాగర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి:కౌన్సిలర్ భాగ్యవతి






నారాయణపేట ఏప్రిల్ లోకల్ గైడ్ :2:నారాయణపేట మున్సిపాలిటీ 11వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ డాక్టర్ భాగ్యవతి మల్లేష్ కోరారు.గురువారం 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈరోజు వార్డ్ నెంబర్ 11 తాసిల్దార్ జయకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ డాక్టర్ భాగ్యవతి మల్లేష్ వార్డు సమస్యల గురించి వివరిం చారు. ఇప్పటిదాకా ప్రభు త్వం చేపట్టిన పనులు చేపట్ట బోయే కొత్త కార్యక్రమాలు చర్చించి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మున్సి పల్ మేనేజర్ అజీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభయాంజ నేయ స్వామి ఆలయానికి 10 తులాల వెండి బహుకరణ



నారాయణపేట ఏప్రిల్ 2:లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కేంద్రం లోని గొడుగు గేరి శ్రీ అభ యాంజనేయ స్వామి ఆల యానికి బట్టి కృష్ణ కుమా రుడు బట్టి శ్రీ కిషన్ పది తులాల వెండిని గురువారం హనుమాన్ జయంతి సంద ర్భంగా బహుకరణ చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పోషల్ వెంకట్ రాములు, పూజారి శివానంద్ చేతుల మీదుగా బహుకరణ చేశారు. అంతకంటే ముందు తెల్లవా రుజాము నుండి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు నారా యణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, నాగమ్మ మాణిక్యప్ప, గొల్ల రవి , శ్వేతా వెంకటేష్ గౌడ్, లతోపాటు కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు మిర్చి వెంకటయ్య, పళ్ళ గోపాలకృష్ణ, పళ్ళ వెంకట్ రాములు, డబ్బా నారా యణ, కావాలి రాజు, సంజు ప్రకాష్, యాదగిరి నగేష్, పోషల్ నారాయణ, కుంటి మారి నర్సింలు, గొడుగు లక్ష్మణ్, పళ్ళ రవికుమార్ ,శివశంకర్,అశోక్ ,సంతోష్ , పళ్ళ హనుమంతు, పళ్ళ రాజు , బొంబాయి బాలాజీ, బి మోహన్ లతోపాటు తదిత రులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



నారాయణపేట ఏప్రిల్ 2లోకల్ గైడ్ ::గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని నారాయణపేట మండలం చిన్న జట్రామ్ గ్రామ సర్పంచ్ నడిమింటి జ్యోతి నాగేష్ అధికారులను కోరారు.గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై పలు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సరోజమ్మ,కార్యదర్శి సుజాత,ఉప సర్పంచ్ ఎస్.రమేష్,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 131వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్

### జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎస్ ఎన్.ఎల్ఎ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)131వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎస్ ఎన్.ఎల్ఎ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం ₹5,000 రూపాయలను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాస్కర్ శివరామ రెడ్డి వెంకట్రావు నరసింహాచారి , ముని , నరసింహ రెడ్డి పాల్గొన్నారు. అన్నివేళలా సదా మీ సేవలో ఉంటానని చెప్పారుజాలిగం రాకేష్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి / సీనియర్ నాయకులు, కుత్బుల్లాపూర్

## హనుమాన్ జయంతి వేడుకల్లో బక్కి వెంకటయ్య పాల్గొన్నారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 2:పోతారెడ్డి గ్రామంలోనిహనుమాన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలందరూ హనుమంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

### సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




ఖమ్మం, ఏప్రిల్– 2:లోకల్ గైడ్ :సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాశీక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బచ్చు విజయ్ కుమార్, నూతి సత్యనారాయణ గౌడ్ డి.సి.సి. అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అమరగాని వెంకన్న, వడ్డెబోయిన నరసింహ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస గౌడ్, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, కోడి లింగయ్య, పగడాల నాగరాజు, షేక్ షకినా, అంబాల వెంకటేశ్వరరావు, తోడేటి దుర్గాప్రసాద్, పెరుగు వెంకటరమణ యాదవ్, జక్కుల వెంకటరమణ, బెల్లం కొండ శరత్, బండి నాగేశ్వరరావు, పెల్లూరి విజయ్ కుమార్, రమణ కుమార్, రవి కుమార్, కొప్పెల్లి శ్రీనివాస్, సమ్మయ్య, బడపట్ల సుదర్శన్, యాదాల నాగేశ్వరరావు, జ్యోత్స్న నాయక్, బత్తిని రాజు, మురళీ కృష్ణ, గంగరాజు, రామకృష్ణ, మాధవి, సతీష్, ముత్యాల రావు, వీరయ్య, మొగలయ్య, చందర్ రావు, రామకృష్ణ, బిసి కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ నామస్మరణతో మార్మోగిన కిస్మత్పూర్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ పరిధిలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ కిస్మత్పూర్ దేవాలయ కమిటీ చైర్మన్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా హనుమాన్ నిర్వహించారూ. కిస్మత్పూర్ లోని స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద నుంచి హనుమాన్ విగ్రహాలను గ్రామంలోని నలుమూలల ఊరేగింపుగా తీసుకెళ్తూ జై హనుమాన్ జై శ్రీరామ్ అను నినాదాలు వీధుల్లో తిప్పుతూ ఊరేగించారు . ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు యువత వివిధ ప్రజా పార్టీ నాయకులు మహిళలు అందరు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: డిఎస్పీ శ్రీనివాసు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 2:సిద్దిపేట సైబర్ క్రైమ్ డిఎస్పీ జి. శ్రీనివాసు సైబర్ నేరాల పట్ల విశ్రాంత ఉద్యోగులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా సిద్దిపేటలోని మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఫర్ సీనియర్ సిటిజన్స్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, వాట్సాప్ వీడియో కాల్స్‌ను నమ్మవద్దని,పోలీసులమని చెప్పుతూ "డిజిటల్ అరెస్ట్" పేరుతో బెదిరించే మోసగాళ్ల మాటలకు లోనుకావద్దని తెలిపారు. చట్టంలో "డిజిటల్ అరెస్ట్" అనే పదమే లేదని స్పష్టం చేశారు.క్రిప్టో, ఫారెక్స్, స్టాక్స్ వంటి పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పి మోసం చేసే సంఘటనలు పెరుగుతున్నాయని, మొదట చిన్న లాభాలు చూపించి పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టించేలా మభ్యపెడుతున్నారని హెచ్చరించారు.అలాగే బ్యాంక్ అధికారులమని చెప్పి ఆధార్, పాన్ అప్‌డేట్ పేరుతో ాూలు,ూాఖ ఫైల్స్ పంపించి ఖాతాలను ఖాళీ చేసే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని లింకులు, మెసేజ్‌లు ఓపెన్ చేయవద్దని చెప్పారు.సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదాఙఙఙ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చాట్‌బాట్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముచ్చింతల పాఠశాలకు స్మార్ట్ క్లాస్ గదులు




శంషాబాద్, ఏప్రిల్ 2 (లోకల్ గైడ్): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం హై స్కూల్ కు స్మార్ట్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్, హెచ్ పి సహకారంతో ముచింతల్‌లో ఒక స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను విజయవంతంగా గురువారము ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం కింద, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఒక డెస్క్‌టాప్ కంప్యూటర్, ప్రింటర్, యుపిఎస్, మరియు కేజీ నుండి పీజీ వరకు డిజిటల్ కంటెంట్‌తో ముందుగా లోడ్ చేయబడిన 75-అంగుళాల ప్యానెల్‌ను అందించింది.ఏ ఐ యుగంలో, విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు వారిని భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి, వారికి అత్యాధునిక సాంకేతికతను అందించడం చాలా అవసరం. ఈ స్మార్ట్ క్లాస్‌రూమ్, విద్యార్థులు దృశ్య మరియు ఇంటరాక్టివ్ బోధనా పద్ధతుల నుండి ప్రయోజనం పొందేలా చేస్తుంది, తద్వారా అభ్యాస ప్రక్రియను మరింత ప్రభావవంతంగా మరియు ఆసక్తికరంగా మారుస్తుంది.ఈ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధునిక విద్యా సాధనాలను అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించినందుకు, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ మరియు హెచ్పి లకు పాఠశాల తరపున మేము హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్
## నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తలారి యాదయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 2 .(లోకల్ గైడ్). తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్గొండ పట్టణానికి చెందిన తలారి యాదయ్య ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి నియామక పత్రాన్ని నల్గొండ జిల్లా టి యు ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కే .శ్రీనివాస్, జిల్లా నాయకులు వల్కి వెంకటేశం, పి యు జె ఎ సి నాయకులు వై. రాంబాబు యాదవ్, గంజి రాజేందర్,లెక్చరర్ లు, డి .మహేందర్, సుధాకర్, పెండెం ధనుంజయ, గంజి వెంకన్న లు, సీనియర్ ఉద్యమ కారులు రేఖల బిక్షశీ ల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలి దశ, ఉద్యమ కారులకు న్యాయం జరిగే వరకు టి యు ఎఫ్ తరుపున ఉద్యమించాలని కోరారు.ఈ ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు మరియు ఉమ్మడి జిల్లా టి యు ఎఫ్ నాయకులశీదరికీ తలారి యాదయ్య కృతజ్ఞతలు తెలిజెసారు.

## నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్,తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ల ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో మండల,జిల్లా స్థాయిలో అవగాహన శిబిరాలు నిర్వహించాలని,మున్సిపల్ కమిషనర్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి అవకాశాల సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.కార్యాలయాల నోటీసు బోర్డులలో సమాచారం ప్రదర్శించాలని తెలిపారు.జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా దినపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని,విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అర్హులైన విద్యార్థులకు,నిరుద్యోగ యువతకు సమాచారం అందించాలని తెలిపారు.పలు దేశాలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జర్మనీ దేశంలో నర్సింగ్,ఎలక్ట్రికల్,పవర్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు,ఖతార్,దోహా దేశాలలో నర్సింగ్ ఉద్యోగాలు,గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ,హౌస్ కీపింగ్,వెయిటర్లు,బార్బెండర్లు,వంట మనుషులు,హోటల్ రిసెప్షనిస్ట్,స్పా థెరపిస్టులు,ఎలక్ట్రీషియన్లు,ప్లంబర్లు,లైఫ్ గార్డులు,గార్డెనర్లు,బెల్ బాయ్స్,ఫిషర్ మెన్ ఇతర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఉద్యోగాల సంబంధిత విద్యార్హతలతో పాటు అభ్యర్థుల వయసు 21నుండి 35సంవత్సరాల మధ్య ఉండాలని,ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం కలిగి ఉండాలని,2,3 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.వసతి,ఆహారం,మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా,సివి వెంటనే ‍శీఎశీఎస్త్రశ్రీశీఝశ్రీఏస్త్రఝఅశ్రీ.ఙశీఎ, ‍శీఎశీఎ.తీవంబఎవఏస్త్రఝఅశ్రీ.ఙశీఎ లకు మెయిల్ చేయవచ్చని,ఇతర వివరాలకు 9440048590,9440049937,9440051452,8919047600 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.
## జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 2. (లోకల్ గైడ్).వంటింటి గ్యాస్ ధరలను యుద్ధం పేరుతో పెంచడం అన్యాయమని, వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ధరలు అమాంతం పెరిగిపోయాయని, దీంతో సామాన్య ప్రజలు తినలేని, కొనలేని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాలను గాలికొదిలేసి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆమె విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు, ఉచిత విద్య మరియు వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురికి కాలువలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెండింగ్ బిల్లులు కూడా చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలంతా ఐద్వా సంఘంలో సభ్యులుగా చేరి, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండ అనురాధ, శాఖ కార్యదర్శి కమ్మపాటి లక్ష్మి, అధ్యక్షురాలు వెలుగు పున్నమ్మ, నాయకురాలు రుద్రాక్ష హేమలత, నాంచారమ్మ, యాదమ్మ, పార్వతమ్మ, అంజమ్మ, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా
## హనుమాన్ జయంతి వేడుకలు: శోభయాత్రలో
## పాల్గొన్న బిఆర్ఎస్ కాటేదాన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ , సాయిబాబా నగర్ , బాబుల్ రెడ్డి నగర్ , కటేదాన్ , మైలర్ దేవ్ పల్లి బస్తీల్లోని శ్రీ హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఏంతో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..భక్తిభావం మనుషుల్లో క్రమశిక్షణను, ఐక్యతను పెంచుతుందన్నారు. హనుమంతుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నరేందర్ , శ్రీను , కొంపల్లి జగదీష్ , రామస్వామి , ఆనంద్ , బాల్ రాజ్ , అశోక్ , వెంకటేష్ , వెంకటరమణ , భగవాన్ దాస్ , జె సునీల్ , రిషి , బీంశప్ప , శేఖర్ , భూషణ్ తదితరులు పాల్గొన్నారు..

## మానవసేవే మాధవసేవ.. సమాజ సేవకుడు
## -చిన్న శ్రీశైలం యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మానవసేవనే మాధవసేవగా భావించి పేదల సేవలో నిరంతరం ముందుండే సమాజ సేవకుడు చిన్న శ్రీశైలం యాదవ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ వారి మిత్ర బృందం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కష్టాలలో ఉన్న నిరుపేదలకు అండగా నిలుస్తూ "అన్న అంటే నేను ఉన్నాను" అనే భావంతో సేవలందిస్తున్న శ్రీశైలం యాదవ్ నిజమైన సేవా తత్వానికి ప్రతిరూపమని కొనియాడారు. పేద, ధనిక అనే తేడా లేకుండా తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆతిథ్యం ఇచ్చే ఆయన సేవాభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్, శ్రీశైలం యాదవ్ ని సన్మానించి, అష్టైశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత కృషి చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షిస్తూ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కేసాయన్న ముదిరాజ్, ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, సుభాష్, తదితరులు పాల్గొని శ్రీశైలం యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కోటకొండలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



నారాయణపేట ఏప్రిల్ 2(లోకల్ గైడ్ :నారాయణపేట మండలంకోటకొండలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ అధ్యక్షతన,పంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించా రు.గ్రామ సభ తెలంగాణ గీతంతో ప్రారంభించగా అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలగురించి,లబ్ధిదారుల పేర్లు చదివి వినిపిం చారు.అదే విధంగా రాబోయే కాలంలో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాధాన్యత క్రమం లో చేపట్టబోయే పనుల గురించి తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్నప్ప యాదవ్,వార్డ్ సభ్యులు రామకృష్ణ,చెవుల కిస్టమ్మా,పరశురామ్, రఫీ,ప్రజా ప్రతినిధులు కాశీనాథ్,ప్రభజన్ రావు,ఎడ్ల రాజు, చెవుల మల్లేష్, సాక ప్రవీణ్,బొల్లురాము,హాజీ,ఎదురింటి రాములు,నీలి దామోదర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో అన్నదానం.
## - గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు.





లోకల్ గైడ్/తాండూర్: హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని కోట్ల హనుమాన్ దేవాలయంలో గ్రామ సర్పంచ్ డివై నరసింహులు, ఉప సర్పంచ్ డివై ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శులకు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుంది అని తెలిపారు.ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా యువత చెడు మార్గంలో వెళ్లకుండా, సన్మార్గంలో ముందుకెళ్తూ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఉండాలని తెలిపారు. వీలైనంతవరకు సాటి మనిషికి సహాయం, ఏదో విధంగా సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ఆధ్యాత్మిక మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దాహార్తిని తీర్చేందుకు
## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

- ఖడ్గం వీరయ్య జ్ఞాపకార్థంగా 19 సంవత్సరాల నుంచి చలివేంద్రం ఏర్పాటు.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఖడ్గం వీరయ్య జ్ఞాపకార్థంగా, వారి కుటుంబ సభ్యులు తిప్పయ్య, రవీందర్... రైతులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కొనియాడారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 19 సంవత్సరాల నుంచి చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఖడ్గం వీరయ్య కుటుంబానికి దేవుడు ఎల్లప్పుడూ తోడుండాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ మహా పడిపూజా.

- దేవాలయ ప్రాంగణంలో జై శ్రీరామ్ అంటూ మార్మోగిన రామ నామస్మరణ.

- కోట్రీక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా పడిపూజ.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలోని కన్య పాఠశాల సమీపంలో గల హనుమాన్ దేవాలయంలో, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోట్రిక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ క్రమంలో ఆంజనేయస్వామిని పల్లకిలో ఊరేగిస్తూ మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి నైవేద్యం, అభిషేకం, సమర్పించి తీర్థ ప్రసాదాలు పొందారు. ఈ నేపథ్యంలో హనుమాన్ స్వాముల ఆటపాటలు, చిన్నారులు చేసిన నృత్యాలు, మహిళల చప్పట్లు అందరిని ఆకట్టుకున్నాయి. పడిపూజలో పాల్గొన్న భక్తులందరూ జై శ్రీరామ్ అంటూ రాముని నామస్మరణలో నిమగ్నం అయిపోయారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు, కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, అశోక్, వినోద్, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఆదిలాబాద్,
## నిర్మల్ జిల్లాల్లో మంత్రి జూపల్లి పర్యటన

ఉమ్మడి ఆదిలాబాద్(లోకల్ గైడ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రేపు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పర్యటించనున్నారుమధ్యాహ్నం 2:15 గంటలకు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి చేరుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారుసాయంత్రం 4:00 గంటలకు నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయానికి చేరుకుని, సీఎం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షిస్తారు.

## నేడు టచ్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేడు ఉదయం10 గంటలకు టచ్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.టచ్ ఆసుపత్రి యాజమాన్యం,లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి ల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన యూనిట్లను అత్యవసర సమయాల్లో రక్తదానం అవసరం ఉన్నవారికి వినియోగించడానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఖానాపూర్ నియోజకవర్గంలో
## ఘనంగా హనుమాన్ జయంతి :-

పలు మండలాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :-



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (లోకల్ గైడ్) ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఉట్నూర్, ఖానాపూర్,జన్నారం మండలాల్లో నీ ఆంజనేయస్వామి ఆలయాల్లో నిర్మల్ డిసిసి అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో , హనుమంతుడి దీవెనలతో ఆరోగ్యంగా , ఉండాలని పూజలు నిర్వహించాం అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధి - సంక్షేమఫలాలే ప్రజాప్రభుత్వ లక్ష్యాలు
## -భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 02 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాగ్రాభివృద్ధి , ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించి , ప్రజలను " సుభిక్షంగా ఉంచడమే ప్రజాప్రభుత్వ " లక్ష్యశీగా ప్రభుత్వం పనిచేస్తుందని భగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ హిరలాల్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమం లో భాగంగానే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక లను రూపొందించి తక్షణ అభివృద్ధి కార్యక్రమలను చేపట్టిందని , ఈ ప్రత్యేక కార్యక్రమం వల్ల గ్రామాలలో అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అన్నాడు. గ్రామాల్లో పాలక వర్గాలు కూడా నూతనముగా ఏర్పడిన వాటికీ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని దీని వల్ల ప్రజల్లో నేరుగా వెళ్లి సమస్యల గుర్తింపు తో పాటు పరిష్కార మార్గాలు కూడా తెలుస్తాయని భాగ్యనగర్ తండా గ్రామం లో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో సర్పంచ్ హిరలాల్ మాట్లాడటం జరిగింది . ఈ కార్యక్రమం లో ఎం పీ డీ వో , ఐ కే పీ ఏపీఎం, పంచాయితీ కార్యదర్శి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పాలక వర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ల

## ..జిల్లా కలెక్టర్ ఆశిష్
## సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం .


కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు



.లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2.......జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డి లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు.ఇదేవిధంగా, కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు.ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , డిప్యూటీ ఎమ్మార్వో , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సంకేపల్లిలో వైభవంగా మల్లన్న స్వామి యంత్ర ప్రతిష్ఠ మహోత్సవం

-పాల్గొన్న..అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని సంకేపల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో, శ్రీ గొల్లకేతమ్మబలిజ మేడలమ్మ సహిత మల్లన్న స్వామి వారి యంత్ర ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తుల రద్దీతో ఆలయం కళకళలాడింది. ఈ మహోత్సవానికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మల్లన్న స్వామి ఆలయాలు గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మికతకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని, ఇలాంటి యంత్ర ప్రతిష్ఠలు గ్రామ అభివృద్ధి, శాంతి, సుభిక్షాలకు దోహద పడతాయని తెలిపారు. ప్రజలంతా సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, పరస్పర ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసు యాదవ్, తల్లారి యాదగిరి తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలలో భాగస్వాము లయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. పూజలు, హోమాలు, ప్రత్యేక అర్చనలు, మంగళహారతులతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవం సంకేపల్లి గ్రామంలో భక్తి భావాన్ని మరింతగా పెంచడమే కాకుండా, గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించే విధంగా విజయవంతంగా ముగిసింది.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్ చిన్న ఘటనలకు మతరంగు పూస్తే కఠిన చర్యలు

సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



నిర్మల్ జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 2(లోకల్ గైడ్ ). నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ తాగిన మైకం లో వ్యక్తుల మధ్య జరిగే చిన్నపాటి గొడవలు, చిల్లర తగాదాలు, సాధారణ రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కావాలని కొంత మంది ఆకతాయిలు మత రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు.ఇటువంటి చర్యలు ప్రజల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలు, విద్వేషాలను సృష్టించ డానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేయడం, సంఘటనలను వక్రీకరించి మతపరమైన కోణంలో చూపించడం వంటి చర్యలను కఠినంగా పరిగణిస్తామని నిర్మల్ జిల్లా పోలీస్ హెచ్చరిస్తోంది.ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తుంది..ఈ సందర్భంగా నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిజానిజాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుని ఏకగ్రీవం

వికారాబాద్ జిల్లా రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య




లోకల్ గైడ్ తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి,:వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా టైగర్ కృష్ణయ్య ను రాష్ట్ర కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హైదరాబాద్ లోని కుషాయిగూడ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని కృష్ణయ్య కు, అంధ జేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు. కొమ్ము ప్రేమ సాగర్ యాదవ్ మాట్లాడుతూ.... రైతు సంక్షేమ సేవా సంఘం భూ సంరక్షణ,గోసంరక్షణ, వన సంరక్షణ, భూమిని కాపాడుకుందాం ,గోవును కాపాడుకుందాం, పండ్ల మొక్కలను మొక్కలను, ఔషధ మొక్కలను, నాటడం, పశు సంపద ను కాపాడడం, అవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే, రసాయన ఎరువులను వాడవద్దనే, భూసారాన్ని, కాపాడుదామనే నినాదాలతో పని చేస్తుందని, రైతులను చైతన్య పరుస్తూ....రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు పెంచి ఆదుకోవాలని, తదితరలు డిమాండ్ లతో పని చేస్తుందని, తెలియ జేయడం జరిగింది. రైతు సంక్షేమ సేవా సంఘం నిస్వార్థంగా, లాభాపేక్ష, లేకుండా సమాజ సేవకే అంకితమై. పని చేస్తుందని తెలియ జేశారు.ఆహారం తోనే ఆరోగ్యం, అది రైతు తోనే సాధ్యం అని ప్రేంసాగర్ యాదవ్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ... నాపై నమ్మకంతో వికారాబాద్ జిల్లా రైతు సేవా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగ నియమించినందుకు, రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము. ప్రేమ్ సాగర్ యాదవ్ గారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు తప్పకుండా వికారాబాద్ జిల్లాలో త్వరలోనే మండల కమిటీలు, జిల్లా కమిటీ, ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా, పెద్ద ఎత్తున రైతు సమస్యల పైన, పోరాటాలు రూపొందిస్తామని, రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్టుగా, పైన తెలిపిన అనేక అంశాల పైన, పనిచేస్తామని, ఈ సందర్భంగా వారికి కృష్ణయ్య హామీ ఇచ్చరు

# నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి...

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా చేపట్టిన నిర్మాణం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య సూచించారు.గురువారం బెల్లంపల్లి మున్సిపాలిటీలో అమృత్ 2.0పనుల పురోగతిని ఆకస్మికంగా సందర్శించి పట్టణంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న త్రాగునీటి సరఫరా,పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు వేసవి కాలం అయినందున ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ డిఈఈ ని ఆదేశించారు.పనులు వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించడమే అమృత్ 2.0లక్ష్యమని,నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సమయపాలనతో పనులు పూర్తి చేయాలని సూచించారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

- స్పెషల్ ఆఫీసర్ పోలా నవీన్ కుమార్.
- మారేపల్లి తండాలో గ్రామసభ నిర్వహణ.



లోకల్ గైడ్/తాండూర్: గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని స్పెషల్ ఆఫీసర్ పోల నవీన్ కుమార్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, సోమవారం మండల పరిధిలోని మారేపల్లి తండా గ్రామపంచాయతీ ఆవరణలో, గ్రామ సర్పంచ్ హేమిబాయ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 500 కి గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, మొక్కలు నాటడం, త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవడం గ్రామ కార్యక్రమాల పాల్గొనడం వంటి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమీబాయి, గ్రామ కార్యదర్శి ఆసియా సుల్తానా,అంగన్వాడీ టీచర్ ఆర్తి బాయి,వార్డ్ సభ్యులు కమిలి బాయి, డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై మెరుపు దాడులు.

- అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.
- అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు.
- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న అక్రమార్కులపై టాస్క్‌ఫోర్స్, పెద్దేముల్ పోలీసులు గురువారం సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం...తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం మరియు పెద్దేముల్ పోలీసులు కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో మంబాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా, కందేనెల్లి గ్రామంలో ఒక ఇసుక ట్రాక్టరును పట్టుకున్నారు.అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్నందుకు గాను సదరు వాహనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గ్యార లక్ష్మి సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2:కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ మండలం పోతారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గ్యార లక్ష్మి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆమె కన్నుమూయడం జరిగిందిఆమె మరణానంతరం అవయవదానం చేయాలనే మహోన్నత నిర్ణయం వారి కుటుంబ సభ్యులు తీసుకోవడం ద్వారా గ్యార లక్ష్మి గారు మరణానంతరం కూడా పలువురికి ప్రాణదానం చేసి వారిలో సజీవంగా ఉన్నారన్నారుఈ నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పోతారం గ్రామానికి చేరుకుని గ్యార లక్ష్మి గారి భర్త సాయిలు గారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అవయవదానం చేయడం ద్వారా ఇతరులకు జీవితం అందించిన వారి కుటుంబ నిర్ణయం అత్యంత ప్రేరణాత్మకమని, ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని షబ్బీర్ అలీ గారు అన్నారు. ఇటువంటి మహత్తర సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, గ్యార లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో ప్రభుత్వం మరియు పార్టీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ కేక్ కట్ చేసి గణేష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణేష్ కుమార్ ఆయురారోగ్యాలతో ఆనంద సంతోషాలతో జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నాయకులు, కార్యకర్తలు కలిసి వేడుకను ఆనందంగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక రాజకీయ నాయకుల జన్మదిన వేడుకలు కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందించ డంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు నాయకత్వంపై విశ్వాసాన్ని పెంచడంతో పాటు పార్టీ కార్యకలాపాలకు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయి. ఈ కార్యక్రమంలో ఏం.శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో వార్డు సభ...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు కౌన్సిలర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం17వ వార్డులో గ్రామసభ నిర్వహించారు .99రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ వార్డు సభకు,17వ వార్డు పరిధిలోని ప్రజలందరు హాజరై వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు హాజరై మున్సిపల్ వైస్ చైర్మన్ (17 వ వార్డు కౌన్సిలర్) సంబంధిత అధికారులకు తెలియజేశారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో వార్డులో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన పలువురు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక తమకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని,అదేవిధంగా రేషన్ కార్డులు,200 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యం,500రూపాయల గ్యాస్ సబ్సిడీ,ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సౌకర్యాలు,అంతేకాకుండా రైతు రుణమాఫీలు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే,కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల అవసరాలు గుర్తిస్తు ఎప్పటికప్పుడు స్పందిస్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ ను స్థానికులు అభినందించారు.ప్రజల సమస్యలపై వేగంగా స్పందించడం వల్ల ప్రజాప్రతినిధులపై నమ్మకం మరింత బలపడుతుందని బస్తి ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్లూరా ఆఫీసర్, వార్డు అధికారి ఉదయ్ కిరణ్, ఆర్ పి రాజలక్ష్మి, బస్తీ వాసులు తోకల రాజశేఖర్, బొద్దుల తిరుపతి, చిప్ప మల్లికార్జున, మీస కృష్ణ, తొంగల అంజయ్య, సామల రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో 50 పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన షబ్బీర్ అలీ



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2.కామారెడ్డి జిల్లా కేంద్రం లో దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు చేయించిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తూ, స్థానికంగా ఉన్న పలు సమస్యలను తెలుసుకున్నారు.స్థలానికి సంబంధించిన సమస్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించి, వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, దోమకొండ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ 50 పడకల ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని అనుమతులు పూర్తి చేసి త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు మరో ముందడుగు -ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రేషన్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (రిజిస్టర్ నెంబర్ 1264/2003) ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం మొత్తం 45 రోజుల పాటు కొనసాగనుంది. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా కుట్టు యంత్రం వినియోగం, డిజైనింగ్, దుస్తుల తయారీ వంటి అంశాలలో ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించనున్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మహిళలకు స్వయం ఉపాధి మార్గాలను చూపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. శిక్షణ పూర్తి చేసిన తరువాత మహిళలు స్వంతంగా టైలరింగ్ పనులు ప్రారంభించి ఆదాయం పొందే అవకాశముంది. దీంతో కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు సమాజంలో మహిళల స్థానం మరింత బలపడుతుంది. అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. నమోదు వివరాలు శిక్షణ ప్రారంభ తేదీలను త్వరలో ప్రకటించ నున్నట్లు తెలిపారు.

# కలెక్టర్ కు బేడ బుడగ జంగాల వినతి పత్రం



మాచారెడ్డి లోకల్ గైడ్ ఏప్రిల్ 2: మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి బేడ బుడగ జంగాల వర్గం సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుడగ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ తమకు ఎస్సీ సర్టిఫికెట్ లో ఉపకులం గోసంగి గా నమోదు కావడంతో సమస్య ఎదురవుతుందని తెలిపారు అదేవిధంగా ఇతర ప్రాంతాల్లో బెడగా బుడగ జంగాలుగా సర్టిఫికెట్లు ఇస్తున్నారని తమ కూడా అదే విధంగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి....

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అన్ని విధాల సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 7,16,29వ వార్డులలో నిర్వహించిన వార్డు సభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,వాటి అమలు తీరు,అట్టడుగు నిరుపేదలకు పథకాలు అందుతున్న తీరును ఆయా వార్డు ప్రజలకు వివరించారు.అదేవిదంగా ప్రజా పాలనలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు,భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులు వివరించారు.మున్సిపల్,రెవెన్యూ,పోలీస్,విద్యుత్ శాఖల అధికారులతో పలు పథకాల అమలుపై సమీక్ష,పథకాల అమలుకు ఇంకా తీసుకోవాల్సిన సూచనలు,ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపైన సమీక్ష నిర్వహించారు.వార్డులలో ఏమైనా సమస్యలు,సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉన్నట్లైతే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్ లు,వివిధ శాఖల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# కారేపల్లి గ్రామానికి రెండు బోర్లు -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ

-సర్పంచ్ టోనీ కృషి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 02 : కారేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మేదరి టోనీ కృషి పట్టుదలతో, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు కారేపల్లి మండల ప్రజల మీద ఉన్న ప్రేమతో వెంటనే ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జరిచేయ్యడం తో అప్రమతమైన అధికారులు ఎం పీ డీ వో , ఎం పీ వో సహకారంతో కారేపల్లి గ్రామంలో బుధవారం నాడు బీ సి కాలనీ లో ఒక్క బోరు, గురువారం నాడు చాకలి బజారు కాలనీ వాసులకు బోర్ వెయ్యడం జరిగింది. సర్పంచ్ టోనీ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా ఎమ్మెల్యే సహకారం తో బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి , కాలనీ వార్డు సభ్యులు విజయ్ (11వ వార్డు), యాకూబ్ అలీ (5వ వార్డు), అంజయ్య (6వ వార్డు), కుమార్ (7వ వార్డు), కాలనీ వాసులు , పెద్దలు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తాం. గ్రామపంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నాం

ఎలుకగూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గౌరీ ప్రియ.



జిల్లెడు చౌదరి గూడెం, ( లోకల్ గైడ్): అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎలుకగూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గౌరీ ప్రియ తెలిపారు. గురువారం ఎలుకగూడెం గ్రామపంచాయతీలో వివిధ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ చాకలి బందయ్య అధ్యక్షతన ఇందిరమ్మ గ్రామసభ నిర్వహించారు.



ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గౌరీ ప్రియ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం, గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం, కొత్త వాటికి ప్రతిపాదనలు స్వీకరించడం, ప్రజలు ఇచ్చిన సమస్యలపై గ్రామ సభలో తీర్మానం చేసి ఆయా పనులను పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు సర్పంచ్ ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ చాకలి బందయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే సహకారంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ పరిధిలోని ఎలుకగూడెం, లక్ష్మీదేవి పల్లి, బోయగూడ లలో 18 మంది లబ్ధిదారులకుఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 56 మందికీ 4 వృద్ధాప్య, 8జవికలాంగుల పింఛన్లను అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకంలో 192 మందికి గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నామన్నారు. అదేవిధంగా గ్రామ జ్యోతి పథకంలో 113 మందికి ఉచిత కరెంటు అందిస్తున్నామని, ఏడు మందికి ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయడంతో పాటు 378 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామని తెలిపారు. 24 సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులకు గాను 255 మందికి రుణాలను అందించడం జరిగింద అన్నారు.ప్రస్తుతం వర్మి కంపోస్ట్ పనులు, అంగన్వాడి భవన నిర్మాణం బోయగూడలోని పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఈ గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో పలువురు ప్రజాప్రతినిధులు వాళ్ళు సూచనలు చేశారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ నర్సింహా రెడ్డి, లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ రాంరెడ్డి, వీ ఓ ఏ సుస్మా, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

వికారాబాద్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ



లోకల్ గైడ్, వికారాబాద్ :తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ ఆఫీసు ముందర వంటావార్పువిద్యుత్ ఆర్టిసన్ మరియు అన్మాండ్ మరియు పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని శాఖల మాదిరిగా వారిని రెగ్యులరైజ్ చేసి వారికి సరిపడా విధంగా పేస్కేల్ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ సర్కిల్ కార్మికులు టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద లంచ్ అవర్ ధర్నా కార్యక్రమానికి కార్మికులందరూ పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులు మరియు మీటర్ రీడర్లు బిల్ కలెక్టర్స్ పీస్ రేట్ కార్మికులు పిఏలు ఎస్పీఎంలు అన్మానుడు టిఆర్ఇ కార్మికులు వీరందరూ కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లా శాఖల ఆయా జిల్లా ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిరసన కార్యక్రమాల కు దిగడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ మాదిగ గారు వారి ధర్నాకు మద్దతు ఇచ్చి వారి సమస్యల పరిష్కార దిశలో ఏర్పరచుకున్న ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయడంలో తమ భాగస్వామ్యం ఉంటదని హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక మిగులు నిధులతో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కకావికలం చేసిన కేసీఆర్ను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటులో సభ్య సమాజం అంతా కలిసి రేవంత్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న కూడా కెసిఆర్ పాలన మాదిరిగా అన్ని శాఖలు వారి వారి సమస్యల కోసం ధర్నా కు దిగిన సందర్భాలను మనం చూసినం కెసిఆర్ పాలనలో అదేవిధంగా ఆర్టిజన్ కార్మికులు ధర్నాకు దిగడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు వచ్చే వర్షాకాలం కంటే ముందు వివిధ గాలివాన గనుక బలంగా వీస్తే కనీసం పవర్ పోల్స్ మరియు కరెంటు వైర్లు సరిచేయడానికి వారు గనుక విధులు బహిష్కరిస్తే తెలంగాణ సమాజం చాలా ఇబ్బందులు గురికావాల్సిన అవసరం వస్తుందని ముందుగానే ఆలోచించి ముఖ్యమంత్రి గారు వారి డిమాండ్లను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటరాములు మరియు మొగులయ్య శివని వెంకట్ టీవీ ఏఈ జెఎసి జేఏసీ వికారాబాద్ సర్కిల్ కార్మికులు పాల్గొన్నారు

# కొండాపూర్‌లో రూ.95 లక్షలతో అభివృద్ధి చేసిన మెట్ల బావి పార్క్ ప్రారంభం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నూతనంగా అభివృద్ధి చేసిన మెట్ల బావి పార్క్ (స్టెప్ వెల్ పార్క్) ను పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు సంయుక్తంగా ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక..99 రోజుల కార్యాచరణలో భాగంగా రూ.95 లక్షల అంచనా వ్యయంతో ఈ పార్క్ అభివృద్ధి చేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. కాలనీలలో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేందుకు ఇటువంటి పార్కులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, వర్క్ ఇన్స్ పెక్టర్ రవి, సీనియర్ నాయకులు సుద్దపల్లి విజయకృష్ణ, షేక్ చాంద్ పాషా, మంగళరాపు తిరుపతి పటేల్, మారబోయిన రాజు యాదవ్, యూసఫ్, గోపి, కచ్చావా దీపక్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# రతంగ్ ,కొండా శ్వేతను అభినందించిన నామాజీ



నారాయణపేట ఏప్రిల్ (లోకల్ గైడ్2:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమితులైన రతంగ్ పాండు రెడ్డి , నారా యణపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా కొండా శ్వేత సత్యయాదవ్ ను గురువారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు సత్య యాదవ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ .ఇంద్రసేనారెడ్డి.

రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2. (లోకల్ గైడ్). గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి,నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.



# జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారా నే చేపట్టాలి

- అక్రమ రవాణా ఇసుక ను పూర్తిగా అరికట్టాలి
- ప్రజలకు పారదర్శంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్ వికారాబాద్ :జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి ల తో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం మరియు ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. . ఇసుక రీచ్ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటడ

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ప్రారంభించామని వ్యవస్థాపకులు రాజేశ్వరి తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.పేదలకు దుప్పట్లు,స్వెట్టర్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ బొద్దున సతీష్,సేవకులు పోతరాజుల తిరుపతి,త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్,బి మహర్షిత్,బి శ్రీహర్షిత్ బిందు,శ్రావణి,శ్రీనిధి,అనిల్,అర్చకులు పడిగల వేణుగోపాల్ శర్మ హనుమాన్ భక్తులు,ప్రయాణికులు,బాటసారులు పాల్గొన్నారు.

# 2వ దశలో 45రోజుల తర్వాత జిల్లాకో మండలంలో సమీకృత భూభారతి.

ప్రతి జిల్లాలోని 70 గ్రామాల్లో పూర్తిస్థాయి సర్వే .

ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్.

వీలైనంత త్వరగా సాదాబైనామాలకు పరిష్కారం.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): రాష్ట్రంలో ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 45 రోజుల పాటు పరిశీలించి తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో జిల్లాకొక మండలంలో ప్రవేశపెడతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని విఠాయిపల్లి గ్రామంలో జరిగిన వార్డు సభలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆమనగల్ మండలంతోపాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏ పేదోడు ఏ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు, ఏ అధికారి దగ్గరికి వెళ్లి ప్రాధేయపడవలసిన అవసరం లేదన్నారు. తన చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ తో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ లో లాగిన్ అయితే అన్ని సేవలు లభిస్తాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు ప్రవేశపెట్టిన ధరణి కారణంగా రాష్ట్రంలో 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు దిక్కులేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించిందన్నారు. సాగుచేస్తూ వారి అధీనంలో ఉండే భూములకు సంబంధించి సదరు వ్యక్తి వద్ద కన్సెంట్ తీసుకొని వారికే భూమి పట్టాను ఖరారు చేస్తామని, దీనికోసం వారం రోజుల క్రితం భూభారతిలో సవరణ చేస్తూ జీవో జారీ చేశామని వెల్లడించారు. అంతేగాక గతంలో గ్రామంగా ఉండి ఇప్పుడు మున్సిపాల్టీగా మారిన ప్రాంతాలకు ఈ సాదాబైనామాలు వర్తించేలా చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ప్రజల కోసం తమ రెవెన్యూ శాఖలో గణనీయమైన మార్పులు తెస్తున్నామని దీనిలో భాగంగా అక్రమాల ధరణిని చెప్పినట్లే బంగాళాఖాతంలో కలిపి భూభారతి తెచ్చామన్నారు. ఆధార్ నెంబర్‌లా ప్రతి భూమికి భూధార్ నెంబర్‌ను కేటాయిస్తామని చెప్పారు. అంతేగాక రాష్ట్రంలో 10.984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 5300 మందికి రెండు విడతల్లో ఆరునెలల పాటు శిక్షణ ఇచ్చి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించామని తెలిపారు. సర్వే విషయంలో కూడా పాత పద్ధతులకు స్వస్తి పలికి ఇప్పటికే 411 రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, త్వరలో మరో 400 రోవర్లు రాబోతున్నాయని తెలిపారు. . ఈ సందర్భంగా ఈ నియోజకవర్గ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయ భవనాలకు త్వరలో తాను శంకుస్థాపన చేస్తానని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. సి కార్పోరేషన్ రుణాలకు గడువు 08.04.2026 వరకు పొడిగింపు

లోకల్ గైడ్ తెలంగాణ :షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, వికారాబాద్ జిల్లా వారు "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 సవరించిన పథకాల (క్రింద ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు, (త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంప్ కం(టోల్ మరియు వ్యవసాయ (2)బ్రెలు మొదలైన పథకాలతో లోన్లు ప్రకటించడం జరిగింది. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కు చివరి తేది:02.04.2026 నుండి 08.04.2026 వరకు పొడిగించడం జరిగింది. వయస్సు 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు మరియు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకొనగలరు. మీ-సేవ నుండి పొందిన కులం, ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఖీూజ ఖుతీం), పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, పట్టదారు పాస్ పుస్తకం కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన (ధీూ) కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనగలరు.కావున అర్హత మరియు ఆసక్తికల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు తేదీ:08.04.2026 వరకు నమోదు చేసుకోవచ్చును. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా, రూమ్ నెం.ూ-11&12, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు నందు సంప్రదించగలరు. ఇతర వివరములకు 08416-255866 నందు సంప్రదించగలరు.

# బహుజనుల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయం

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా నేతల ఘన నివాళులు

హుస్నాబాద్, లోకల్ గైడ్:ఏప్రిల్ 2,హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్, సర్వాయిపేట గ్రామాల మధ్య ఉన్న కొమ్ముగుట్ట వద్ద బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి నాయకులు, ప్రజాప్రతినిధులు హజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు, పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుం టూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీ యమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గౌడ సంఘాల నాయకులు, జేఏసీ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్వాయిపేట గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, పెద్ది వెంకట నారాయణ, పొన్నం అనూప్, గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, వెంకన్న గౌడ్, మాటూరి గోపి గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, ఉప సర్పంచ్ బాల్ రెడ్డి , జంపన్న, మాచెర్ల రమేశ్ గౌడ్, ఇల్లందుల లక్ష్మణ్, గట్టు రాములు, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి, వివిధ మండలాల గౌడ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ శిక్షణలో సత్తా చాటిన పెద్దపల్లి జిల్లా అధికారి



పెద్దపల్లి , ఏప్రిల్ 2:(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లాలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్ట్రైక్ ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎస్.డి. రహిమతుల్లా ఇటీవల జరిగిన అటవీశాఖ శిక్షణలో అసాధారణ ప్రతిభ చూపించి సత్తా చాటారు. ఉద్యోగ పదోన్నతి కోసం మూడు నెలల పాటు హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన 8వ బ్యాచ్ ఎఫ్ఎస్ వో(పీ ) శిక్షణలో రహిమతుల్లా నాలుగు బంగారు పతకాలు సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. అతను ఫారెస్ట్ సర్వే, మెన్సురేషన్ & ఇంజినీరింగ్, సిల్వికల్చర్, ఫారెస్ట్ రీసెర్చ్ & అటవీ ఉత్పత్తులు, జీవనోపాధి, ప్లాంటేషన్ ఫారెస్ట్రీ & సోషల్ ఫారెస్ట్రీ మరియు వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు.శిక్షణ ముగింపు సమయంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఐఎఫ్ఎస్ ) డా. సి. సువర్ణ మరియు సీసీఎఫ్ చార్మినార్ సర్కిల్ & డైరెక్టర్ డా. ప్రియాంక వర్గీస్ చేతుల మీదుగా ఈ నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. రహిమతుల్లా సాధించిన ఈ విజయాన్ని జిల్లా అటవీ అధికారి సీఎచ్ శివయ్య మరియు ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మే చివరి నాటికి పెద్దపల్లి మంథని రోడ్డు విస్తరణ పనులు పూర్తి

అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఏప్రిల్ 02:(లోకల్ గైడ్)నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పలు చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ చేసిన తర్వాత పట్టాదార్లు ఎక్కడైనా పనులకు ఆటంకం కలిగిస్తే వెంటనే తహసిల్దార్ దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. పీఎం జుగాడ్ క్రింద చేపట్టిన పనులు చాలా ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని పలు విద్యా సంస్థలో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల పురోగతి వివరాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. మనకు అందుబాటులో ఉన్న సమయంలో పనులు వేగవంతం చేసేందుకు అవసరమైతే షిఫ్ట్ లు పెంచాలని, రాత్రిపూట కూడా లైట్ వెలుతురులో పనులు కొనసాగేలా చూడాలని అన్నారు.మంథని లో 5 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మే 15, 2026 నాటికి పెద్దపల్లి మంథని మధ్య బీ.టి రోడ్డు పనులు పూర్తి కావాలని, మే నెలాఖరు నాటికి లైనింగ్,మీడియన్ పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రావుల చెరువు, అయ్య గారి చెరువు వద్ద బండ్ నిర్మాణం, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని పంట పొలాలకు మరొక తడి నీటి విడుదల అవసరం ఉందని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ.ఈ.పి.ఆర్.శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవ్ పల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): మైలార్ దేవ్ పల్లి విలేజ్ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు, భక్తులతో కలిసి శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా శ్రీ హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో స్మరించారు. యాత్రలో భక్తులు "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.



# మాజీ జెడ్పిటిసి యాకమ్మ పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి(లోకల్ గైడ్ )రాయపర్తి మండలంలోని కోలనుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ జెడ్పిటిసి వంగాల యాకమ్మ మరణించిన విషయం తెలుసుకుని బుధవారం రోజు ఆమె స్వగృహానికి వెళ్ళి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొని ఆమె పాడే మోసి యాకమ్మ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించి శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు.వారి వెంట రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు,తదితరులున్నారు.

# 9 వార్డు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు అని చెప్పుకొనే పంజా కల్పన



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూరు మున్సిపాలిటీ లోని 9వ వార్డు లో గురువారం రోజు జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా స్థానిక వార్డ్ కౌన్సిలర్ కిన్నెర కవిత సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఎలక్ట్రిసిటీ సిబ్బంది అందరి సమక్షంలో ఇంటి ఓనరు పూర్తి అనుమతితో గోడ పైనుండి చెట్టు,కరెంటు వైర్లకు తాకుతుంది.గతంలో ఇదే చోట చాలా ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి.ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించే క్రమంలో శిథిలావస్థలో ఉన్న గోడ కూడా కూలడం జరిగింది .అభివృద్ధి కార్యక్రమాలు ఓర్వలేక మతిభ్రమించి దీన్ని కొందరు కావాలని రాజకీయంగా ఉపయోగించుకోవడానికి ఇవాళ శతవిధాల ప్రయత్నించారు.ఈ విఫల ప్రయత్నానికి అడ్డుకట్టగా ఇంటి ఓనర్ అయినటువంటి కొమ్మినేని వెంకటలక్ష్మి వచ్చి వారి సొంత వాంగ్మూలాన్నీ మరియు స్వహస్తాలతో సంతకం చేసినటువంటి వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది.

# ఘనంగా పంచముఖి నాగేంద్ర స్వామి ఆలయ20వ వార్షికోత్సవం



తొర్రూరు (లోకల్ గైడ్ )డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి దేవాల యంలో 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం రోజున ఆలయ అర్చకులు ఓలేటిగీతాచార్యులు , యాదగిరాచార్యులు ,నరసింహమూర్తి శర్మ , గన్నవరం ఘనంగా కనుల పండుగ నిర్వహించారు . ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమాల ను ప్రారంభించారు. పంచ సూక్తపఠనంతో ,గోక్షిరాభిషేకం పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజ ,మహానివేదన, మంత్రపుష్పం, కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు. స్వామి వారిని నూతన వస్త్రాలతో పుష్ప మాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం అశ్వత్థ నారాయణ కళ్యాణోత్సవం చేపట్టగా, స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం మహాసంకల్పం మొదలగు కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా జరిపారు.ఈ కళ్యాణోత్సవంలో సంగారెడ్డిపేట రాహుల్ హరిత దంపతులు స్వామివారికి నూతన వస్త్రాలను, మాంగల్యాన్ని సమర్పించారు. ఈ కళ్యాణవేడుకలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ ,కౌన్సిలర్ చకిలేలా అలివేణి ,ఆలయ కమిటీ చైర్మన్ గోపారపు నాగేశ్వరరావు, సభ్యులు కల్లూరి నాగేంద్రచారి, ధారనాగ శివప్రసాద్ ,నాగరాజు మణికుమార్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష ప్రసాద వినియోగం చేశారు ఆలయ కమిటీ తరపున చైర్మన్ శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

# గ్రామ సభలో అధికారులను నిలదీసిన ప్రజలు.

## - సంక్షేమ పథకాలు అందడం లేవంటూ ఆగ్రహం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో, తమకు సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. ఈ నేపథ్యంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో అక్కడే ఉన్న పోలీసులు స్థానికులను అడ్డుకున్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను వమ్ము చేస్తూ సంబరాలు నిర్వహిస్తారా అని మండిపడ్డారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఆమోదం లేకుండా కేవలం గ్రామ సభ ద్వారా తీర్మానం ఎలా చేస్తారని మాజీ సర్పంచ్ తలారీ విరప్ప అధికారులను ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి పై డిపిఓ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చెయ్యడంలో ప్రభుత్వం విఫలం అయిందని, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, మహిళలకు 2500రూపాయలు, ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని అన్నారు. అర్హులైన పేదలు ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. గ్రామంలో ఎటువంటి అభివృద్ధి లేక కుంటుపడింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలు సమర్పించిన అధికార యంత్రాంగం



ములుగు, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరునాగారం, చింతగూడెం, బుట్టాయిగూడెం, ముప్పనపల్లి తదితర పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, అధికారులు కలిసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ తెలంగాణ గీతం ద్వారా ఐక్యతను చాటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నివేదికలను సమర్పించారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన



వనపర్తి జిల్లా లోకల్ గైడ్ ఏప్రిల్ 02:వనపర్తి పట్టణం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా వివిధ వార్డుల యందు వార్డు సభలు నిర్వహించడం జరిగింది. ఇట్టి వార్డ్ సభలలో మొదట తెలంగాణా గీతం మరియు ముఖ్యమంత్రి సందేశం



వినిపించి రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు దగ్గరగా ఉన్న అనేక సంక్షేమ పథకాలు అనగా 1) ఇందిరమ్మ ఇల్లు 2) మహలక్ష్మి 3) గృహ జ్యోతి 4) చేయూత పెన్షన్ 5) ఇందిరమ్మ చీరల పంపిణి 6) మహిళా సంఘలకు వడ్డీ లేని రుణాలు 7) మహిళా సంఘలకు బ్యాంకు లింకేజ్ ల ద్వారా రుణాలు, 8)కళ్యాణ లక్ష్మి, శాధి ముభారాక్ 9) రేషన్ కార్డులు, వివిధ అభివృది పనులు ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు సంక్షేమ పలాలు అందిచుచున్నారు అని మరియు భవిష్యత్తులో చేపటబోయే పథకాలు,1) ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం 2) ఇంటర్మీడియట్ వరకు అల్పహర పథకం 3) ఇంతర్మిడియట్ వరకు మధ్యాహ్న బోజన పథకం 4) దివ్యాంగ్లలైన ఇంతర్మిడియట్ విద్యార్థులకు వెహికిల్స్ పథకాల గురుంచి ప్రజలకు వివరించడం జరిగింది. వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు వార్డు కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మునిసిపాల్ కార్యాలయంలో జరిగిన వార్డ్ సభ నందు శ్రీమతి ఎం. మాధవి చైర్పర్సన్ ఎన్. వెంకటేశ్వర్లు మునిసిపాల్ కమిషనర్ మరియు ప్రైమరీ స్కూల్ నాగవరం నందు జరిగిన వార్డ్ సభ నందు జి . మధుసూదన్ గౌడ్ వైస్ చైర్మెన్ గారు మరియు వివిధ వార్డులలో కౌన్సిలర్స్, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, అధికారులు, సూపర్ వైజర్లు స్వయ సహాయక సంఘల సభ్యులు, ఎన్,జి,ఓ లు ప్రజలు పాల్గొని వార్డులలోని సమస్యలను పరిస్కరించవలసినదిగా అభివృది పథకాలు అర్హులు అయిన పేద ప్రజలకు అందే విధంగా అధికారులు పని చేయాలని సూచించడం జరిగింది.

# కావడిగుండ్లలో గ్రామసభ విజయవంతం

## 99 రోజుల పల్లె ప్రణాళికపై చర్చ




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :గ్రామ వికాసమే ధ్యేయంగా కావడిగుండ్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన '99 రోజుల పల్లె ప్రణాళిక' గ్రామసభ విజయవంతంగా జరిగింది. గ్రామ సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామ సమస్యల పరిష్కారం, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై కీలక చర్చలు జరిగాయి. గ్రామ కార్యదర్శి మోతిలాల్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సభకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ముఖ్యంగాఅభివృద్ధి ప్రణాళిక గ్రామంలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై తీర్మానం చేశారు. గతంలో జరిగిన పనుల వ్యయం, నాణ్యతపై ప్రజలకు జవాబుదారీతనంగా లెక్కలను వివరించారు. ఎండాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. అర్హత ఉండి, ఇంకా పథకాలు అందని వారు ఆందోళన చెందవద్దని సర్పంచ్ లక్ష్మణరావు భరోసా ఇచ్చారు. అటువంటి వారు



నేరుగా మండల పరిషత్, లేదా రెవెన్యూ కార్యాలయాల్లో సంప్రదించవచ్చని, లేదా గ్రామ కార్యదర్శి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడకం మంగరాజు, గ్రామ పెద్దలు కంగాల కల్లయ్య, మాజీ సర్పంచి కంగాల భూలక్ష్మి, వాసం బుచ్చిరాజు, ఈదర మోహన్ రావు, మేన్ని పాండురాజు, కొమరం రవి పాల్గొన్నారు. వార్డు మెంబర్లు కంగాల వంశీ కుమార్, వాసం పోతురాజు, కుంజా నాగమణి, మడకం పాపారావు, కుంజా మంగ, కొమరం ముత్తమ్మ, పోతన సుధాకర్ మరియు వివిధ గ్రామాల నాయకులు మడకం పాపారావు, జెడి బుచ్చయ్యతో పాటు పంచాయతీ పరిధిలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాము.

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2. ( లోకల్ గైడ్). ఈనెల 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి , అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 5 న ఉదయం 9 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర ఆర్ & బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులుచే పూలమాలలు వేసే కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం ఎన్జీ కళాశాల ఎదుట సమావేశం ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు

## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 2.( లోకల్ గైడ్) ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.గురువారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . రానున్న మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు,సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని, అందుకే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు




మంత్రి తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు, తెలంగాణ మోడల్ స్కూల్ లను నిర్మిస్తున్నామని ఈ పాఠశాలల కు విద్యార్థులను తీసుకువెళ్లేందుకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు, నూతనంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నదని, రాష్ట్రంలోని మూడు కోట్ల 15 లక్షల మంది ప్రజలకు లాభం చేకూరేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకం అమలు చేయనుందని, ప్రమాదంలో లేదా జబ్బులతో ఎవరైనా చనిపోతే ఇందిరమ్మ జీవిత బీమా అమలవుతుందని, ఏప్రిల్ ఒకటి నుండి ఈ పథకం ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు. అలాగే ఎల్ కె జి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించే కొత్త పథకాన్ని కూడా అమలు చేయనున్నామని, దివ్యంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలు అందిస్తున్నామని, రైతులు సేంద్రియ వ్యవసాయంతో పాటు, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కోరారు. తిప్పర్తి మండల కేంద్రంలో 60 లక్షలతో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని, మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తున్నామని, 6 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల మంజూరు చేసామని, 26 కోట్ల రూపాయలతో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జీవో త్వరలో రానుందని, 15 రోజుల్లో టెండర్లు పిలిచి అన్ని సేవలు అందించేలా పీహెచ్సీ ని తీర్చిదిద్దుతామని, అలాగే కనగల్ లో సైతం పిహెచ్ సి ని మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలో గతంలో 100 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిధులు లేనందున మధ్యలో నిర్మాణాలు ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయిస్తామని, నెల రోజుల్లో గృహప్రవేశాలకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశాల కోసం తన సొంతంగా ప్రతి ఇంటికి 20వేల రూపాయలు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు, ఇదివరకే 130 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామన్నారు.మండలంలో గ్రామ సమాఖ్య భవనాలను నిర్మిస్తున్నామని ,సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు ,సాగునీరు అందించే కాలువల మరమ్మతులకు మూడున్నర కోట్ల రూపాయలు వెచ్చించి లైనింగ్ చేపట్టామని, మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం పాతబడిపోయినందున 70 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని చూడాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తిప్పర్తి మండలానికి రెండు బస్సులు ఇచ్చేందుకు మంత్రి హామీ ఇచ్చారు. అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని, మహిళలకు ఇదివరకే వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండలం సమాఖ్య ద్వారా 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మహిళా సంఘాలు ముందుకు రాగా, అందుకు వెంటనే మంత్రి స్పందిస్తూ మహిళా సంఘాల చేత మూడు దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. తిప్పర్తి మండల కేంద్రానికి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో 100 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వగా గతంలో నిధుల చెల్లింపుతో ఆగిపోయాయని ,మంత్రి ఆదేశంతో తక్కిన నిధులను వెచ్చించి త్వరగా నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవలే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10 వేల కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించారని ,మండలంలో 352 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరా మహిళ శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, రైతులకు రైతు భరోసా నిధులను ఇటీవల ప్రభుత్వం అందించిందని, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా సర్పంచుల వ్యవస్థ చాలా ముఖ్యమని అన్నారు. పేద కుటుంబాలకు ,అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ లబ్ధి అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ రజిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, ఎల్పిజి తదితర పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు వారు పొందిన లబ్ధిని తెలియజేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వంటింటి వార్‌కు 'చెక్'..

## గ్యాస్ లేకుండానే సులభంగా వంటలు
## సహజ పదార్థాలతో నోరూరించే రుచులు
## అతివలకు తప్పనున్న వంటింటి శ్రమ



స్పెషల్ డెస్క్: ప్రతి ఇంటా ఇప్పుడు ఒకటే చర్చ. వంటింట్లో గ్యాస్ అయిపోతే? సిలిండర్ సమయానికి రాకపోతే? ప్రత్యామ్నాయం ఏంటి? వంటలు ఎలా? ఇదంతా ఎందుకంటే యూఎస్--ఇరాన్ యుద్ధం ప్రభావం ఇప్పుడు మన వంటింటి వరకూ వచ్చింది. ఎక్కడో జరుగుతున్న యుద్ధమే కావొచ్చు. కానీ ఆ వార్ కాస్తా ఎల్పీజీ సరఫరాను దెబ్బతీయడంతో ప్రతి ఇంటి సమస్యగా మారింది. ఈ సమస్య రోజురోజుకూ ముదురుతోంది. ఎన్ని రోజులు ఇది కొనసాగుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వంట గ్యాస్‌కు, వంటలకూ ప్రత్యామ్నాయాలు వెతుక్కోవడం తక్షణ పరిష్కారం. గ్యాస్ లేదంటే ముందుగా గుర్తొచ్చేది ఎలక్ట్రిక్ స్టవ్ (ఇండక్షన్ కుక్‌టాప్స్), ఎలక్ట్రిక్ కుక్కర్, సోలార్ కుక్కర్, ఇతర అప్లయెన్సెస్. ఇవి మార్కెట్లో విరివిగా దొరుకుతున్నా అందరికీ కొనే స్తోమత ఉండకపోవచ్చు. పల్లెల్లో కట్టెలు, బొగ్గు వంటివి ఇంధనంగా వాడుతున్నారు. పట్టణాల్లో వీటిని వాడటం సాధ్యం కాదు. ఉపకరణాలను కొనలేనివారు, సహజ ఇంధనాలను వాడలేనివారు, ఇంకా చెప్పాలంటే అందరూ.. ఇవేవీ అవసరం లేకుండానే సహజ పదార్థాలతో వంటలు ఎలా చేసుకోవచ్చో తెలుసుకుందామా..

### వంటింటి శ్రమను తగ్గించేలా..

స్టవ్‌తో పనిలేకుండా సహజ ఆహారంతో విభిన్న వంటకాలను నిమిషాల వ్యవధిలోనే తయారు చేసుకోవచ్చు. కొన్ని పచ్చళ్లు, పొడులు రోట్లో లేదా రాయిపై నూరుకోవచ్చు. మిక్సీ ఉంటే మిక్సీలోనూ కొన్ని వేసుకోవచ్చు. నూనెల వాడకం, వేపుళ్లు తగ్గించవచ్చు. వండటం, పాత్రలు శుభ్రం చేసుకోవడంలో మహిళలు ఎక్కువ కష్టపడాల్సిన పని ఉండదు. ఖర్చు తగ్గుతుంది. ఇక రుచి అంటారా.. వేరుశనగ, నువ్వుల వంటి నూనె గింజల పొడులు వాడతాం కాబట్టి రుచి అద్భుతంగా ఉంటుంది.

### పూర్వకాలపు నిల్వ రోటి పచ్చళ్లు

ఒకప్పుడు స్టవ్ అవసరం లేకుండానే రోటి పచ్చళ్లు తయారుచేసుకునేవాళ్లు. నూనె తాలింపు కూడా చాలా వాటికి అవసరం లేదు. వేడి వేడి అన్నంలో వీటిని కలుపుకొని తింటే.. ఆ రుచిని మాటల్లో చెప్పలేం. పండు మిర్చి పచ్చడి, టమాటా పచ్చడి, కరివేపాకు పచ్చడి, క్యారెట్ పచ్చడి, మామిడికాయ కొబ్బరి పచ్చడి, దోసకాయ రోటి పచ్చడి, కరివేపాకు క్యారెట్ పచ్చి కొబ్బరి పచ్చడి, ఉల్లిపాయ కారం, దోసకాయ--మామిడి కాయ పచ్చడి, కొత్తిమీర పచ్చడి వంటివి ఇలా తయారుచేసుకోవచ్చు. మామిడి పిందెలతో కూడా నిల్వ రోటి పచ్చడి పెట్టుకోవచ్చు. పుట్న?నల పప్పు, చింతపండు, ఎండుమిర్చి వంటి వాటితో పచ్చడి చేయవచ్చు. పాలకూర, పుదీనా, కొత్తిమీర, ఉసిరి, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి నూరి గ్రీన్ చట్నీ చేసుకుంటే రుచిగా ఉంటుంది. పచ్చి పెసరపప్పు లేదా పెసర్లు, మొలకెత్తిన పెసర్లు, పొట్టు పెసరపప్పుతో పచ్చడి చేసుకోవచ్చు.

### పొడులు

ఎన్ని కూరలు ఉన్నా.. పొడులను వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ మజాయే వేరు. వెల్లుల్లి కారం, పెసరపప్పు పొడి, కంది పొడి, కారప్పొడి, నువ్వుల కారం మొదలైనవి త్వరగా చేసుకోవచ్చు.

### రెడీమేడ్ ఆవకాయ

మామిడి కాయ ఆవబద్దలు మన ఇళ్లలో ఉండే పెద్దలందరికీ తెలుసు. అప్పటికప్పుడు తయారుచేసుకుని అన్నంలో కలుపుకొని తినేయొచ్చు. క్యాలీఫ్లవర్ పచ్చడి, దోస ఆవకాయ, సొరకాయ వంటివి కూడా ముక్కలతో రెడీమేడ్‌గా చేసుకుని ఫ్రిజ్‌లో ఓ 10 రోజుల వరకు నిల్వ ఉంచుకుని వాడుకోవచ్చు.

### చాలా సులభంగా

బ్యాచిలర్లు చాలా సులభంగా, గ్యాస్ అవసరం లేకుండానే తయారుచేసుకునే పచ్చళ్లు చాలా ఉన్నాయి. ఉల్లి--నిమ్మ పచ్చడి, మామిడల్లం పచ్చడి (వేసవిలో వచ్చే మామిడి అల్లంతో), అల్లం కారం, ఉల్లిగడ్డ పచ్చడి, పచ్చిమిర్చి పచ్చడి, పచ్చి టమాటా పండ్లతో నిల్వ పచ్చడి వంటివి ఈ కోవలోకి వస్తాయి.

### మంచి ప్రత్యామ్నాయం

తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచయిత, మిద్దెతోట ప్రచారకులు

కూరగాయలు, నూనె గింజల వంటి సహజ పదార్థాలు వాడతాం కాబట్టి వంటకాలు రుచికరంగా ఉంటాయి. సూక్ష్మ పోషకాలు అలాగే ఉంటాయి. సహజ ఆహార పదార్థాల్లో ప్రాణశక్తి ఉంటుంది. వాడే పదార్థాలు ఎవరి స్తోమతను బట్టి వారు ఎంచుకొనేవెసులుబాటు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి మంచిప్రత్యామ్నాయం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఖర్చు తక్కువ.

### మిక్స్‌డ్ సలాడ్లు

మొలకలు (పెసలు, శనగలుమొదలైనవి), నానబెట్టిన పల్లీలు, క్యారెట్, బీట్ రూట్ తురుము, కీరదోస ముక్కలు, జామకాయ ముక్కలు, కాస్త నిమ్మరసం చల్లిబ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవచ్చు. ఫ్రూట్ సలాడ్లు (వీటిలో డ్రై ఫ్రూట్స్ కావాలంటే కలుపుకోవచ్చు)

### పెరుగు పచ్చడి

పెరుగు పచ్చడి చాలాసులభంగా చేసుకోగలిగేది. తాలింపు లేకపోయినాఫర్వాలేదు. ముల్లంగిపెరుగు పచ్చడి, పచ్చిపులుసు వంటివి అప్పటికప్పుడుతయారుచేసుకోవచ్చు.

### కొబ్బరి తురుముతో


పచ్చి కొబ్బరి తురుము, దంచిన పచ్చి మిర్చి కలిపి అందులో నిమ్మరసం వేసుకోవచ్చు. లేదంటే మామిడికాయ తురుము కలిపినా బాగుంటుంది. పచ్చి పెసరపప్పు,పచ్చి కొబ్బరి తురుము, క్యారెట్ తురుము, కీరా ముక్కలు, నిమ్మరసం, ఉప్పు కలుపుకొంటే కోసంబరి సిద్ధం.

### ఈ రెడీమేడ్ లడ్డూలు--తీపి పొడులు

కేవలం వంటలే కాదు టైమ్ పాస్‌కి, స్నాక్స్‌లా తినడానికి రెడీమేడ్‌గా లడ్డూలు, తీపి పొడులు తయారుచేసుకోవచ్చు. ఇవి పిల్లలకు చాలా బలమైన ఆహారం. మొక్కజొన్న పిండికి, బెల్లం కలిపి సత్తు పిండి తయారుచేసుకోవచ్చు. దానిపై బాదం, కిస్‌మిస్ వంటి డ్రైఫ్రూట్లు అలంకరణ చేసుకుని తినొచ్చు. వేరు శనగ పొడి, బెల్లం కలిపి పొడి చేసుకోవచ్చు. అటుకులు, పచ్చి కొబ్బరి తురుము, బెల్లం తురుముతోనూ లడ్డూ చేసుకోవచ్చు.

# మౌలిక సదుపాయాలకు ఏఐ దన్ను


## లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కావాలి
## పెద్ద ఎత్తున నిపుణులైన కార్మికులకు డిమాండ్



చరిత్రలో ఎన్నడూ ఎరుగని స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధ (ఏఐ) తోడ్పడుతోందని ఎన్‌విడియా వ్యవస్థాపకుడు, సీఈవో జెన్సెన్ హువాంగ్ చెప్పారు. ఇందుకోసం లక్షల కోట్ల కొద్దీ డాలర్ల పెట్టుబడులు అవసరమన్నారు. ఈ పరిణామాలతో నిపుణులైన కార్మికులకు భారీగా డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఏఐని గతంలోలాగా ఏదో సాధారణ అప్లికేషన్‌లాగా పరిగణించడానికి లేదని, విద్యుత్తు.. ఇంటర్నెట్‌లాగా కీలకమైన మౌలిక సదుపాయంగా చూడాల్సిన పరిస్థితి ఉందని హువాంగ్ ఒక బ్లాగ్‌పోస్ట్‌లో చెప్పారు. 'మనం ఇప్పుడిప్పుడే నిర్మాణాన్ని మొదలుపెట్టాం. ఏదో, కొన్ని వందల కోట్ల డాలర్లను ఇన్వెస్ట్ చేశాం. కానీ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాలంటే ఇది సరిపోదు. లక్షల కోట్ల డాలర్లు కావాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అసాధారణ స్థాయిలో చిప్ ఫ్యాక్టరీలు, కంప్యూటర్ అసెంబ్లీ ప్లాంట్లు, ఏఐ ఫ్యాక్టరీలు నిర్మితమవుతున్నాయి. ఇదంతా కూడా మానవ చరిత్రలోనే అత్యంత భారీ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనగా మారబోతోంది' అని పేర్కొన్నారు.

### అయిదంచెల కేక్..

విద్యుత్, చిప్‌లు, మౌలిక సదుపాయాలు, మోడల్స్, అప్లికేషన్ల మేళవింపుతో కృత్రిమ మేధ అయిదంచెల 'కేక్'గా ఉంటుందని హువాంగ్ అభివరి?ంచారు. పరిశ్రమల్లో భారీ స్థాయి మార్పుల వల్ల సంప్రదాయ టెక్ రంగం పరిధికి వెలుపల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. 'ఈ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు భారీ స్థాయిలో కారి?మకులు కావాలి. ఏఐ ఫ్యాక్టరీలకు ఎలక్ట్రీయన్లు, ప్లంబర్లు, పైప్‌ఫిట్టర్లు, స్టీల్‌వర్కర్లు, నెట్‌వర్క్ టెక్నీయన్లు, ఇన్‌స్టాలర్లు, ఆపరేటర్లు కావాలి. మంచి జీతభత్యాలు ఉండి, నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలివి. అలాంటి నిపుణులకు కొరత నెలకొంది. ఈ పరివర్తనలో పాలుపంచుకునేందుకు కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీల్లాంటివేమీ అవసరం లేదు' అని హువాంగ్ చెప్పారు. సంప్రదాయ కంప్యూటింగ్ మోడల్‌ను కృత్రిమ మేధ ఏ విధంగా మార్చివేస్తోందనేది ఆయన వివరించారు. ఏఐ మోడల్స్ గతేడాది కీలకమైన దశలను దాటాయని పేర్కొన్నారు. ఔషధాల డిస్కవరీ , లాజిస్టిక్స్, కస్టమర్ సర?వసు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ తదితర రంగాల్లో పెద్ద స్థాయిలో ఉపయోగపడుతోందని, ఆర్థికంగా ప్రయోజనాలను చేకూరుస్తోందని హువాంగ్ చెప్పారు. డీప్‌సీక్--ఆర్1లాంటి ఓపెన్ సోర్స్ మోడల్స్, ఏఐ వినియోగాన్ని మరింత వేగవంతం చేస్తున్నాయని కితాబిచ్చారు.




# వేసవికాలంలో రోజూ కొబ్బరినీళ్లను తాగాల్సిందే..



వేసవికాలం అనగానే మండే ఎండ, అధిక చెమట, అలసట, నీరసం వంటి సమస్యలు గుర్తుకు వస్తాయి. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా అవసరం. చెమట ద్వారా శరీరం ద్రవాలను ఎక్కువగా కోల్పోతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. శరీరం హైడ్రెటెడ్ గా ఉండడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. కనుక వేసవిలో ద్రవాలతో పాటు ద్రవాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా బయట ఎక్కువగా పనిచేసే వారు ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే చక్కెరలు ఎక్కువగా ఉండే శీతల పానీయాల కంటే కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరినీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గడంతో పాటు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి. ఇది సహజమైనది, ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వేసవికాలంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేస్తుంది. ఎండలో ఎక్కువగా తిరిగిన తరువాత కొబ్బరి నీటిని తీసుకోవడం మంచిది. చెమట కారణంగా శరీరం ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పొటాషియం, సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఎలక్ట్రోలైట్స్ తిరిగి శరీరానికి అందుతాయి. శరీరంలో ద్రవసమతుల్యం పునరుద్ధరించడంతో పాటు కండరాల నొప్పులు తగ్గుతాయి. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. అలసట, చర్మంపై రాషెస్, తలనొప్పి వంటి ఎండ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

### కిడ్నీ స్టోన్లకు పరిష్కారం..

వేసవిలో జీర్ణక్రియ సమస్యలు తలెత్తడం సహజం. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల దీనిలో ఉండే బయోఆక్టివ్ ఎంజైమ్స్, సహజ ఆల్కలైన్ గుణాలు జీర్ణాశయానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీంతో ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వేసవికాలంలో శక్తిని త్వరగా కోల్పోతూ ఉంటారు. అటువంటి సమయంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల దీనిలో ఉండే సహజ చక్కెరలు, మెగ్నీషియం శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. కొబ్బరి నీరు సహజంగానే డయురెటిక్ గా పని చేస్తుంది. ఇది మూత్రవిసర్జనను పెంచి శరీరంలో విషాలను, వ్యర్థపదార్థాలను బయటకు పంపుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్ల వంటి సమస్యలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా తయారవుతుంది. కొబ్బరి నీటిలో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరం మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. కనుక ఈ నీటిని తాగడం వల్ల బీపీ అదుపులో ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీరు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని కూడా మితంగా తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులు, క్రానిక్ కిడ్నీ డిసీజ్, అధిక రక్తపోటు, పొటాషియం ఉన్న ఆహారాలను మితంగా తీసుకునే వారు కొబ్బరి నీటిని వైద్యుల సూచన మేరకు తీసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.



# పొట్టులోనే పుట్టెడు



వేసవితోపాటే తాటి ముంజల సీజన్ కూడా వచ్చేస్తుంది. మండే ఎండల నుంచి.. ఈ ఐస్ ఆపిల్ ఎన్నోరకాలుగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, చాలామంది తాటి ముంజల పైన ఉండే పొట్టును పక్కన పడేస్తుంటారు. కానీ, అందులోనే అసలైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు తాటి ముంజలపైన లేత పసుపు రంగులో ఉండే పల్చని పొట్టులో.. ఫైటోకెమికల్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి.. కణాల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పొట్టులో అధిక శాతం లభించే పీచు పదార్థం.. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. వేసవిలో వచ్చే మలబద్ధకాన్నీ నివారిస్తుంది. ఇక తాటి ముంజలు శరీరానికి ఎంత చలువ చేస్తాయో.. పైన ఉండే పొట్టుకూడా అంతే స్థాయిలో శరీర వేడిని తగ్గిస్తుంది. ఎండ వల్ల వచ్చే కడుపులో మంట, ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. వేసవిలో చెమటకాయలు, ఎర్రటి దద్దుర్లు లాంటివి పలకరిస్తాయి. ఈ చర్మ సమస్యలకు తాటి ముంజలపై ఉండే పొట్టుతో చెక్ పెట్టొచ్చు. ఈ పొట్టుతో నేరుగా చర్మంపై రుద్దడం వల్ల.. దురద, చెమటకాయలు తగ్గుతాయి. అయితే, ముంజలు లేతగా ఉన్నప్పుడే ఈ పొట్టు మృదువుగా, రుచిగా ఉంటుంది. ముంజలు ముదిరిపోతే.. పొట్టు కూడా వగరుగా మారుతుంది. జీర్ణం అవ్వడానికి సమయం పడుతుంది. కాబట్టి, లేత ముంజలపై ఉండే పొట్టును తినడమే మంచిది.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు దొరేపల్లి గ్రామ సభలో కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 2: లోకల్ గైడ్ :అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది చేకూరుస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని మద్దూరు మండలం దొరేపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన గ్రామసభ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు గ్రామస భలో ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లాడి నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం అన్ని సేవలను అందిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం విషయాన్ని వస్తే.. గతంతో పోలిస్తే మహిళలు ప్రయాణాలు పెరిగాయని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరా కు 6 వేల చొప్పున ఇస్తోందన్నారు. భూభారతి పోర్టల్ తో భూ వివాదాలు తగ్గుతున్నా యన్నారు. జిల్లాలో ఒక్కటే రెవెన్యూ డివిజన్ ఉంద ని,రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్థామన్నారు. అలాగే మద్దూరు మండలం కడ కింద ఉందని, ఈ మండ లంలోని ప్రతీ గ్రామానికి రెండు హైమాస్ట్ లైట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఏప్రిల్ నుంచి మళ్ళీ కొత్త ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ సంఘాల్లో చేరాలని, అలాగే 15 నుంచి18 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు కూడా ఒక సంఘాన్ని ఏర్పా టు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళలకు 2 నెలలకు ఒకసారి వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. సంఘంలోని మహిళలకు ఇన్సూరెన్స్ కూడా ఉంటుందని, ఏదైనా అనుకోని సంఘటన, లేదా ఆకస్మిక మరణం పొందిన మహిళకు 10 లక్షల ఇన్సూ రెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్ప నిసరి అని, కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆధార్ తోనే ముడిపడి ఉన్నాయ న్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కు ఆధార్ అవసరం అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున పథకాలతో పాటు మరో రెండు పథకాలను ప్రారంభించనుందని కలెక్టర్ వెల్లడించారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇంది రమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్ర మంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్య క్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు సభలను విజ యవంతం గా నిర్వహించా లని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగు తున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థాని క ప్రజా ప్రతినిధులు తప్పని సరిగా గ్రామసభలో ఉండాల ని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరా లు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తర హాలో మున్సిపాలిటీ వార్డు లో సైతం సభలు నిర్వహిం చేందుకు అవసరమైన చర్య లు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకా లకు సంబంధించిన మార్గద ర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మున్సిపాలి టీలో ప్రజలందరికీ ప్రజాపా లన ప్రగతి ప్రణాళిక కార్య క్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళి క 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్వ హణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచా యతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహిం చేందుకు ప్రత్యేక అధికారు లను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొ న్నారు. ప్రజల భాగస్వా మ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్య క్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధి కారులు తమకు కేటాయిం చిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వా ములు కావాలని కోరారు. జిల్లాలో పారదర్శకంగా ప్రభు త్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవా లని ఆయన తెలిపారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలో కొంత మంది ఇండ్లు కోల్పోతున్నా రని, వారికి కొత్తగా ఇందిర మ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వా లని బాధితులు కలెక్టర్ ను కోరారు. కాగా అంతకు ముందు ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు వివిధ సంక్షేమ పథకాల గురించి గ్రామసభలో ప్రజలకు వివ రంగా అవగాహన కల్పించా రు. గ్రామ సభలో అన్ని శాఖ ల అధికారులు తమ తమ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక లు,మంజూరైన నిధులు, లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు, తద్వా రా ప్రజలకు పూర్తి సమాచా రం అందించారు

.ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, ఎంపీడీవో, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మీసేవ ఛార్జీల పెంపుపై బీఆర్ఎస్ ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 2:సిద్దిపేటలో మీసేవ ఛార్జీల పెంపుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, నేతలు కోలా రమేష్ గౌడ్, మోహిజ్ మాట్లాడుతూ ఈ పెంపు సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందని అన్నారు.సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రజా పాలన పేరుతో దోపిడీ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఛార్జీలు పెంచడం సరైంది కాదని అన్నారు.పెంచిన మీసేవ ఛార్జీలను వెంటనే తగ్గించాలని, ఆపరేటర్లకు స్థిర వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైడ్ షేరింగ్'తోనే ట్రాఫిక్‌కు చెక్, డాక్టర్ ఎం.రమేష్ ఆదేశాలతో మాదాపూర్ పోలీసుల సర్వే



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ వద్ద మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన సర్వేలో కీలక అంశాలు బయటపడ్డాయి. ఒక గంటలోనే 10,138 మంది సింగిల్ రైడర్లు, కేవలం 3,584 మంది డబుల్ రైడర్లు మాత్రమే గుర్తించారు. అంటే 6,554 మంది అధికంగా ఒంటరిగా ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ తీవ్రత పెరుగుతున్నట్లు తేలింది. సింగిల్ రైడింగ్ వల్ల సమయ నష్టం, ఇంధన వ్యయం, ప్రమాదాల ముప్పు, కాలుష్యం పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. అయినప్పటికీ చాలా మంది ఒంటరిగానే ప్రయాణించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-1 హనుమంతరావు, ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు పాల్గొన్నారు రైడ్ షేరింగ్, కార్ పూలింగ్ పాటించాలి, మెట్రో, బస్సులు వినియోగించాలి, పీక్ అవర్స్‌లో వ్యక్తిగత వాహనాలు తగ్గించాలి, ప్రజలు సహకరిస్తే ట్రాఫిక్ రహిత సైబరాబాద్ సాధ్యమని పోలీసులు తెలిపారు.

## మక్తల్ 6 వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల




నారాయణపేట ఏప్రిల్ 2 లోకల్ గైడ్ ::నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధి లోని 6 వ వార్డు ఉప ఎన్నిక కు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసిన ట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరే షన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మ హత్య చేసుకోవడంతో ఫిబ్ర వరి 11 న. మక్తల్ మున్సిపా ల్టీలోని 15 వార్డులకు మాత్ర మే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలో ని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికే షన్ జారీ చేయడంతో గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ఉప ఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 6 వరకు బీజేపీ అభ్య ర్థి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని, 7న నామి నేషన్ పరిశీలన, 8 న అప్పీ లు కు అవకాశం ఉంటుం దని, 9న నిర్ణయం ప్రకటించ డం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహర ణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధి కారి, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ ఫణింద్రా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కిం పు అదే రోజు ఫలితం వెల్ల డించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఏమైనా అనుకోని కారణాల తో 18న పోలింగ్ జరగక పోతే 19 న పోలింగ్, 20 న కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల అధికా రి స్పష్టం చేశారు. కాగా గురువారం నుంచి పోలింగ్ జరిగే వరకు ఈ నెల 20 వరకు మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికా రి ప్రకటించారు.

## శంషాబాద్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



శంషాబాద్ ఏప్రిల్ 2 (లోకల్ గైడ్):శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్లో షేర్ రావాలి సేవా సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిత్య గీతాలతో ర్యాలీ నిర్వహించారు. విశేష వేషధారణ, ఆటపాటలతో అలరించారు. కత్తి తపస్సులతో ఆయా ఆలయాల్లో హనుమాన్ విగ్రహాలను చందనము పూలు ఇతర పూజ సామాగ్రితో అలంకరించారు. పూజలు జరిపారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## 15వ వార్డులో వార్డు సభ...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో గురువారం15వ వార్డులో గ్రామసభ నిర్వహించారు.99రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ వార్డు సభకు టేకులబస్తి15వ వార్డు పరిధిలోని ప్రజలందరు హాజరై వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు హాజరై కౌన్సిలర్ సంబంధిత అధికారులకు తెలియజేశారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో వార్డులో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన పలువురు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక తమకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని,అదేవిధంగా రేషన్ కార్డులు,200 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యం,500రూపాయల గ్యాస్ సబ్సిడీ,ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సౌకర్యాలు,అంతేకాకుండా రైతు రుణమాఫీలు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే,కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల అవసరాలు గుర్తిస్తు ఎప్పటికప్పుడు స్పందిస్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ ను స్థానికులు అభినందించారు.ప్రజల సమస్యలపై వేగంగా స్పందించడం వల్ల ప్రజాప్రతినిధులపై నమ్మకం మరింత బలపడుతుందని బస్తి ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్ చంద్రశేఖర్,వార్డు అధికారి ఆయిళ్ళ అశోక్,అంగన్వాడీ టీచర్ ఆయిడపు పద్మ,ఆర్ పి బందెల శ్రీలత,సోషల్ మీడియా టిపిసిసి జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,వార్డు ఇంచార్జి కన్నూరి వెంకటేష్, దెబ్బటి రమేష్,కాశీపాక రాజరత్నం,కన్నూరి రాజలింగు,ఎస్కె గౌస్,బొల్లి వంశీ,కోమిరెడ్డి బాలు,చింతల లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపిర్యాదులపై జవాబుదారిగా ఉండాలి సమస్యల పరిష్కారం పాలకవర్గం కలిసి పని చేయాలి

- సీపీఐ(ఎం) నేత కొండెబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా,కారేపల్లి :లోకల్ గైడ్, ఏప్రిల్ 02 : ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళిక గ్రామసభలలో వచ్చిన ప్రజాపిర్యాదులపై పంచాయతీ పాలకవర్గం జవాబుదారిగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కోరారు.గురువారం సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సమస్యల పరిష్కారం కోసంపాలకవర్గం కలిసి పనిచేసి ప్రజామన్నలను పోందాలని సూచించారు. సింగరేణి గ్రామంలో సర్వేనెంబర్ 38 కబ్జాకి గురికాకుండా హద్దులు నిర్ణయించాలని, బీసీ హాస్టల్ ఎస్ఎం హాస్టల్ కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్ షెల్టర్ ఏర్పాటు తో పాటు నిర్మాణం పూర్తయిన ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.కస్తూరిబా,మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హాస్పటల్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు వర్షాలకు మునకకు గురవుతున్నాయని వాటికి గుట్టకిందగుంపు గుట్ట వద్ద గోదాం నిర్మాణం సందర్భంగా తీసే మట్టిని వినియోగించాలని సూచించారు. గత ప్రజా పాలన గ్రామసభలో 400 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించారని వారిలో కేవలం 75 మందికి మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్ 2, ఎల్ 3 మిగిలిన లబ్ధిదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైల్వే లైన్ కోసం ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. కోతులు వీధికుక్కలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కోల్ మైన్స్ సంస్థ నుండి సింగరేణి పంచాయతీకి అభివృద్ధి నిధులు తీసుకువచ్చేలా పాలకమండలి కృషి జరపాలని కోరారు గ్రామంలో మిగిలి ఉన్న వీధుల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు.హిందూ దళిత స్మశాన వాటిక హద్దులు నిర్ణయించాలని,వేసవికాలం ప్రారంభమైనందున నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు చేసుకున్న భూమిలేని పేదలు లందరికీ ఏడాది రూ.12వేలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ వినియోగదారుల అకౌంట్లో జమ కావడం లేదు వాటిని జమ చేయాలని దానికి పాలకవర్గం ప్రభుత్వానికి తీర్మానం ద్వారా కోరాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రావలసిన రూ 60 వేల బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.

## మాదారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కు విశేష స్పందన

-సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 02 : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీ లో " ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక " కార్యాచరణ 99 రోజుల కార్యక్రమానికి సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ గ్రామ పంచాయతీ కీ అందిస్తున్న పనులకు గాను గ్రామ ప్రజల నుండి విశేష స్పందన వస్తుంది. మాదారం, గోవిందు తండా గ్రామ ప్రజల మన్నలను అందుకుంటూ గ్రామలా అభివృద్ధి పదంలో పలు గ్రామాలకు ఆదర్శవంతంగా ముందుకు నడుస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమం లో గ్రామాల్లో ఎటువంటి ప్రశ్నలకు తావు లేకుండా ముందు గానే ప్రజల సమస్యలను గ్రహించి నెరవేర్చడం జరుగుతుంది. సర్పంచ్ ఉమా నరేష్ సమ్మర్ లో గ్రామ పంచాయతీ ప్రజలు నీటి సమస్యలతో ఇబ్బంది పడవద్దు అనీ ముందస్తు గానే గ్రామ వీధుల్లో పైపు లైన్ లీకేజ్ సమస్యలను తీర్చడం జరిగింది. గ్రామ రహదారుల విషయం లో ప్రత్యేక చొర్వతీసుకొని సిబ్బంది సహాయం తో శుభ్రం చెయ్యడం జరిగింది. మాదారం గ్రామ పంచాయతీ ప్రజలు రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని గ్రామ వీధుల్లోనీ డ్రైనేజీ వ్యవస్థ లో పేరుకు పోయినా చెత్త చేదరాన్ని,నిల్వ ఉంటున్న నీటిని మరల పునరావృతం కాకుండా మెరుగు పరచడం జరిగింది. గ్రామ పంచాయతీ లో ఉన్న ప్రతీ ఒక్క అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ చిన్న పిల్లల ఆరోగ్యం, పోషణ, గర్భిణీ స్త్రీల సమస్యలు తలెత్త కుండా ప్రత్యేక శ్రద్ధ చూపడం, పల్లె దావఖాన్లో ప్రజల ఆరోగ్య సమస్యలు రాకుండా పై అధికారులతో సంప్రదింపులు జరిపి కావాల్సిన వైద్య పరికరాలను సమాకుర్చడం జరిగింది.గ్రామాల్లో ప్రజల ఆరోగ్య విషయంలో ఎందరికో మంత్రుల సహకారంతో ఎల్ వో సీ లాంటి నిధులను సమాకుర్చడం , గ్రామ పంచాయతీ కీ ప్రత్యేక చొరవతో హ్యాండ్ పంపులను సమాకుర్చడం వంటి పనులను ముందస్తు గానే పనులను పూర్తి చెయ్యడం జరుగుతుంది. ప్రజా పాలన , గ్రామ సభల్లో ప్రజల నుండి మన్నలను పొందటం తప్ప , ప్రశ్నలకు తావ్ లేకుండా మాదారం గ్రామ పంచాయతీ నీ సర్పంచ్ ఉమా నరేష్ అభివృద్ధి పదంలో ముందుకు నడిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ లాలు మంగ ,స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ , పంచాయతీ సెక్రటరీ విజయ్ , వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీలా నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలి. సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలి. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2 (లోకల్ గైడ్).విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా వంట వార్పు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా ధర్నా కు సంగీభావం తెలుపుతూ వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లొమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో , జేఏసీ రాష్ట్ర జిల్లా నాయకులు సతీష్ జిట్టబోయిన లింగస్వామి,జిల్లా నాయకులు గుండ్ల లింగారెడ్డి ,యాదయ్య , టి వి ఏ ఈ జె ఏ సి స్టేట్ కో కన్వీనర్ సాయిలు, స్టేట్ వైస్ చైర్మన్ చింత ఎల్లయ్య, జిల్లా చైర్మన్ లింగస్వామి, జిల్లా జేఏసీ నాయకులు లింగారెడ్డి విజయ్ కుమార్ ప్రవీణ్ సతీష్ ఉమా నాగమణి రమ్య ట్రాన్స్కో కో కన్వీనర్ సహదేవ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ రమేష్ చంద్రశేఖర్ రెడ్డి లతీఫ్ నగేష్ సైదులు నాగరాజు చాంద్ పాషా జానయ్య వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభకు విశేష స్పందన గ్రామసభ విజయవంతం చింతకాని /



పాతర్లపాడు:లోకల్ గైడ్ : పాతర్లపాడు గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించినారు, ఈ గ్రామ సభకు సర్పంచ్ అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళ సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరాలు తెలియజేశారు, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు, ప్రజల అవసరాల మేరకు రోడ్లు మౌలిక వసతులు అభివృద్ధి చేపడుతామని ప్రజా ప్రతినిధులు తెలిపారు.గ్రామాల్లో సిసి రోడ్లు భారీ స్థాయిలో నిర్మించాలని, సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని వారు వివరించారు, ప్రతి ఇంటికి ఐదు లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇంద్ర బీమా పథకం ప్రవేశపెడుతుందని తెలిపారు నూతన రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లీకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజులు ప్రత్యేక కార్యచరణ తీసుకుంటుందని అన్నారు. వైద్యశాఖ రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం యువజన క్రీడా శాఖ త్రాగినీటి సరఫరా వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రణాళిక సిద్ధం చేయాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నుదులు దృష్టిలో ఉంచుకొని రాబోయే ఐదు సంవత్సరాలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టారు ప్రాథమిక ప్రకారం ఎంపిక చేయాలని ఆమె సూచించారు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ జిపిఓ అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు చింతకాని ఎస్సై పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\